తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | మంగళవారం-20- జనవరి 2026 | సంపుటి : 3 | సంచిక : 232 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in

# సంపద సృష్టించి పేదల చేతికి చేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- సంపద సృష్టించి పేదల చేతికి చేర్చడమే లక్ష్యం
- యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌స్‌తో విద్యా విప్లవం
- సాగునీటి విస్తరణతో సస్యశ్యామలంగా మారుతున్న ఖమ్మం జిల్లా
- మధిర దిశగా వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం ముందడుగు
- కొదుమూరు–వందనం లిఫ్ట్ ఇరిగేషన్ రెండవ దశకు శంకుస్థాపన
- 2,500 ఎకరాలకు స్థిర సాగునీటి వసతి
- మధిర నియోజకవర్గంలో రహదారి, సీసీ రోడ్ల అభివృద్ధి
- సంక్షేమం–అభివృద్ధి సమాంతరంగా సాగితేనే సమగ్ర ప్రగతి

**మధిర, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):**

రాష్ట్రంలో సంపదను పెంచి పేదల చేతికి చేర్చడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మహిళల స్వావలంబన కోసం వడ్డీ లేని రుణాలు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా వంటి పథకాలతో సంక్షేమ పాలనను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు.
రాష్ట్రంలోని పిల్లలు ప్రపంచంతో పోటీపడేలా విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

మిగతా 2లో





# మేడారం పుణ్యక్షేత్రం పునరుద్ధరణ పూర్తి

సమ్మక్క–సారలమ్మ ఆలయాన్ని ప్రజలకు అంకితం చేసిన సీఎం

**మేడారం, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):**

ఆదివాసీల అతిపెద్ద పండుగగా గుర్తింపు పొందిన మేడారం సమ్మక్క-సారలమ్మ పుణ్యక్షేత్రం పునరుద్ధరణ పనులు పూర్తికావడంతో, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ పవిత్ర క్షేత్రాన్ని అధికారికంగా ప్రజలకు అంకితం చేశారు. ఈ చారిత్రాత్మక ఘట్టంలో ముఖ్యమంత్రి కుటుంబ సమేతంగా హాజరై, సమ్మక్క-సారలమ్మ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం పొందారు.



మిగతా 2లో



## తెలంగాణ సమగ్రాభివృద్ధిపై 50 కమిటీలతో తెలంగాణ జాగృతి సమావేశం

ప్రాథమిక నివేదిక సమర్పణ – ప్రజాభిప్రాయంతో భవిష్యత్ దిశపై చర్చ

**హైదరాబాద్, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ రాష్ట్ర స్థితిగతులు, సమగ్రాభివృద్ధి, వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటికి పరిష్కారాలు, వనరుల సమర్థ వినియోగంపై అధ్యయనం కోసం ఏర్పాటు చేసిన 50 కమిటీల సభ్యులతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన విస్తృత అంశాలపై చర్చ జరిగింది.

2లో

# నాగర్‌కర్నూల్ జిల్లా అభివృద్ధికి భారీ ఊతం

- వంతెనలు, రోడ్లు, కళాశాల భవనాలు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు
- మంత్రి దామోదర్ రాజనర్సింహ

**నాగర్‌కర్నూల్, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):**



రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నాగర్‌కర్నూల్ జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లాలో పలు కీలక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు.
నాగర్‌కర్నూల్ పట్టణంలోని ఎండబెట్ల సమీపంలో ఉన్న కేసరి సముద్రంపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.10 కోట్లతో మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, శాసన మండలి సభ్యులు దామోదర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ వంతెన నిర్మాణంతో స్థానిక ప్రజలకు రవాణా సౌకర్యాలు మరింత మెరుగవుతాయని మంత్రి తెలిపారు. అదేవిధంగా నాగర్‌కర్నూల్ మున్సిపల్ పరిధిలోని

మిగతా 2లో

# భూపాలపల్లిలో అభివృద్ధి-సంక్షేమ పనులకు శ్రీకారం

- అటవీ ప్రాంతానికి ప్రొటెక్షన్ వాల్ శంకుస్థాపన, మహిళలకు వడ్డీ లేని రుణాలు
- మంత్రి పొన్నం ప్రభాకర్

**జయశంకర్ భూపాలపల్లి, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. భూపాలపల్లి పట్టణంలోని కృష్ణ కాలనీ, యాదవ కాలనీలకు ఆనుకొని ఉన్న అటవీ ప్రాంతానికి ప్రొటెక్షన్ వాల్

మిగతా 2లో





## సీనియర్ ఫోటో జర్నలిస్టు ఎం. విద్యాసాగర్ మృతి

తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):** సీనియర్ ఫోటో జర్నలిస్టు ఎం. విద్యాసాగర్ హఠాన్మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వివిధ పత్రికల్లో తనదైన శైలితో ప్రతిభను చాటుకున్న విద్యాసాగర్‌ను కోల్పోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు.
సౌమ్యుడు, సహనశీలి అయిన విద్యాసాగర్ ఫోటో జర్నలిజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని ముఖ్యమంత్రి తెలిపారు. వార్తా రంగంలో నిజాయితీ, నిబద్ధతతో పనిచేసిన ఆయన కృషి అనేకమందికి

2లో



# చెన్నూరులో రూ.42.50 కోట్లతో నూతన ఏటీసీ

యువతకు ఆధునిక నైపుణ్య శిక్షణకు దోహదం: మంత్రి వివేక్ వెంకటస్వామి

**చెన్నూరు, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):**

చెన్నూరు పట్టణ కేంద్రంలో రూ.42.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) కు కార్మిక, గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి భూమిపూజ నిర్వహించారు.
ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, కార్మిక మరియు ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఈ నూతన ఏటీసీ పనులు త్వరలోనే పూర్తవుతాయని తెలిపారు. ఆధునిక సాంకేతిక వసతులతో రూపొందుతున్న ఈ కేంద్రం ద్వారా చెన్నూరు పరిసర ప్రాంతాల యువతీ యువకులకు నాణ్యమైన నైపుణ్య శిక్షణ అందుబాటులోకి వస్తుందని చెప్పారు.
చెన్నూరు కేంద్రంగా ఏర్పాటయ్యే ఈ ఏటీసీ ద్వారా కొత్త తరహా కోర్సులు, ఆధునిక సాంకేతిక శిక్షణ, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు నేర్చుకునే అవకాశాలు విస్తరిస్తాయని మంత్రి పేర్కొన్నారు. దీనివల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతో పాటు ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధికి కూడా ఊతం లభిస్తుందని అన్నారు. ప్రభుత్వం యువత నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, ఏటీసీ వంటి కేంద్రాలు తెలంగాణను నైపుణ్య రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా కీలకంగా నిలుస్తాయని ఈ సందర్భంగా నేతలు అభిప్రాయపడ్డారు.

# కాళేశ్వరం పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టుపై హైకోర్టు విచారణ

- ఫిబ్రవరి 20లోపు లిఖితపూర్వక సబ్మిషన్‌లు – 25కు తదుపరి విచారణ

**హైదరాబాద్, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):**



కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏర్పాటు చేసిన పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ కేసులో మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రి హరీష్ రావు,

మిగతా 2లో

## తెలంగాణ నేతన్నలపై రాజకీయ కక్ష: కేటీఆర్

- సిరిసిల్ల మెగా పవర్‌లూమ్ క్లస్టర్‌పై జాప్యంపై కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ



- అన్ని అర్హతలు ఉన్నా ఫైళ్లకు ముందడుగు లేదు
- భూమి, మౌలిక వసతులు సిద్ధం చేసినా స్పందనలేమి
- తెలంగాణ నేతన్నలపై రాజకీయ కక్ష ఆరోపణ

2లో




## సింగరేణి టెండర్లలో భారీ కుంభకోణం

- సీఎం, మంత్రుల వాటాల పంచాయతీలపై మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపణలు

**హైదరాబాద్, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):**

తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాజీ మంత్రి హరీష్‌రావు సింగరేణి టెండర్ల వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు చేశారు.

మిగతా 2లో




## సత్ఫలితాలిస్తోన్న 'సీమిత్ర'

పది రోజుల్లోనే వెయ్యి మందికి భరోసా

**హైదరాబాద్, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):** సైబర్ నేర బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలనే లక్ష్యంతో హైదరాబాద్ పోలీసులు ప్రారంభించిన వినూత్న కార్యక్రమం 'సీ-మిత్ర' ఆశించిన దానికంటే మెరుగైన ఫలితాలు ఇస్తోంది. దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో అమలు చేసిన ఈ విధానం, ప్రారంభమైన కేవలం పది రోజుల్లోనే వందలాది బాధితులకు భరోసా కల్పించింది. ఈ స్వల్ప కాలంలోనే సీ-మిత్ర బృందం వెయ్యి మందికి పైగా బాధితులకు స్వయంగా ఫోన్ చేసి సమస్యలను తెలుసుకుంది.

2లో

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# సంపద సృష్టించి పేదల చేతికి చేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఈ దిశగా రాష్ట్రవ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని, నాణ్యమైన విద్య ద్వారా భవిష్యత్ తరాలకు బలమైన పునాది వేస్తున్నామని అన్నారు. గతంలో ఎండిపోయిన బీడు భూముల్లో నేడు జలసిరులు పారుతున్నాయని, రైతు సంక్షేమమే లక్ష్యంగా సాగునీటితో సంపన్నమైన మధిర దిశగా ప్రభుత్వం ముందడుగులు వేస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఖమ్మం జిల్లాలో సాగునీటి విస్తరణతో బీడు భూములు సస్యశ్యామలంగా మారుతున్నాయని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా రూ.35.75 కోట్ల అంచనా వ్యయంతో 2,500 ఎకరాలకు సాగునీరు అందించనున్న కొదుమూరు-వందనం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం రెండవ దశ పనులకు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా రైతులకు స్థిరమైన సాగునీటి వసతి కల్పించడమే కాకుండా వ్యవసాయ ఉత్పాదకత పెరుగుతుందని తెలిపారు.

అలాగే మధిర నియోజకవర్గంలో రహదారి అభివృద్ధి, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేశారు. అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు సమాంతరంగా కొనసాగితేనే సమగ్ర ప్రగతి సాధ్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు.



# భూపాలపల్లిలో అభివృద్ధి-సంక్షేమ పనులకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణ పనులకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంతో అటవీ ప్రాంతం నుంచి వచ్చే ప్రమాదాలు తగ్గడంతో పాటు, కాలనీల ప్రజలకు భద్రత మరింత పెరుగుతుందని అధికారులు తెలిపారు. పట్టణ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం ఇలాంటి అభివృద్ధి పనులు చేపడుతోందని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

అనంతరం మదర్ థెరిస్సా పట్టణ సమాఖ్యకు చెందిన మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కులను మంత్రి పొన్నం ప్రభాకర్ పంపిణీ చేశారు. మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకాలు స్వయం ఉపాధి అవకాశాలను పెంచి, కుటుంబాల ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తాయని ఆయన తెలిపారు.

అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ కార్యక్రమాలు సమాంతరంగా కొనసాగితేనే పట్టణం సమగ్రంగా ఎదుగుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లిలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.



# కాళేశ్వరం పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టుపై హైకోర్టు విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్, ఇంజినీర్ ఎస్.కె. జోషి దాఖలు చేసిన పిటిషన్లను కోర్టు కలిపి విచారించింది.

కేసీఆర్, హరీష్ రావు తరపున సుప్రీంకోర్టు సీనియర్ కౌన్సిల్ సుందరం వాదనలు వినిపించారు. ఈ వ్యవహారంలో ప్రభుత్వం ఇప్పటికే కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయగా, దానికి ప్రతిగా పిటిషనర్లు రిప్లై సమర్పించారు. పిటిషనర్ల రిప్లైపై ప్రభుత్వం లిఖితపూర్వక సబ్మిషన్ ఇవ్వడానికి సమయం కావాలని అడ్వకేట్ జనరల్ కోర్టును కోరారు.

ఈ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు, ఫిబ్రవరి 20లోపు ప్రభుత్వం లిఖితపూర్వక సబ్మిషన్‌లు దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 25కు వాయిదా వేసింది.

అంతేకాకుండా, తదుపరి విచారణ వరకు పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టును ఆధారంగా చేసుకుని ఎలాంటి చర్యలు చేపట్టవద్దని హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ మధ్యంతర ఆదేశాలతో వ్యవహారం మరింత కీలక దశకు చేరినట్లు న్యాయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# మేడారం పుణ్యక్షేత్రం పునరుద్ధరణ పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

దాదాపు వెయ్యేళ్ల వీరగాథకు, గిరిజనుల జాతి వారసత్వ సంపదకు అద్దం పట్టేలా పునరుద్ధరించిన గద్దెలు, ఆలయ ప్రాంగణం ఈ సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. పునఃప్రారంభం అనంతరం అమ్మవార్లకు ముఖ్యమంత్రి నిలువెత్తు బంగారాన్ని సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. సంప్రదాయ హుందాతనాన్ని కాపాడుతూ ఆధునిక సౌకర్యాలతో రూపుదిద్దుకున్న ఈ పుణ్యక్షేత్రం గిరిజన సంస్కృతి గొప్పతనాన్ని మరింత వెలుగులోకి తెచ్చిందని ఆయన వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు మంత్రివర్గ సహచరులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అంతకుముందు గద్దెల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పైలాన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల ఆరాధ్య దైవాల పరిరక్షణకు, వారి సంస్కృతి-సంప్రదాయాల సంరక్షణకు కట్టుబడి ఉందని ఈ సందర్భంగా సీఎం స్పష్టం చేశారు.

పునరుద్ధరణ పూర్తైన మేడారం సమ్మక్క-సారలమ్మ పుణ్యక్షేత్రం ఇకపై భక్తులకు మరింత సౌకర్యవంతంగా దర్శనాలు కల్పించనుంది. ఈ క్షేత్రం అభివృద్ధితో గిరిజన ఆధ్యాత్మిక వారసత్వం తరతరాలకు నిలిచిపోతుందని, మేడారం జాతర విశ్వవ్యాప్తంగా మరింత ఖ్యాతి గడిస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



# నాగర్‌కర్నూల్ జిల్లా అభివృద్ధికి భారీ ఊతం

(మొదటి పేజీ తరువాయి)

వివిధ వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల నిర్మాణ పనులకు రూ.20 కోట్లతో శంకుస్థాపన చేశారు. పట్టణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఎమ్మెల్యే డా. రాజేష్ రెడ్డి విజ్ఞప్తి మేరకు, పట్టణంలోని జూనియర్ కాలేజీకి నూతన కళాశాల భవన నిర్మాణానికి రూ.9 కోట్లతో మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ



భవనం ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా నాగర్‌కర్నూల్ పట్టణంలో 245 మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి పథకం కింద వడ్డీ లేని రుణాల చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. మొత్తం రూ.70,80,324 విలువైన చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు. మహిళలు స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా బలోపేతం కావాలని ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమాలన్నీ నాగర్‌కర్నూల్ జిల్లా సమగ్ర అభివృద్ధికి కీలకంగా మారనున్నాయని స్థానిక ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు.

# తెలంగాణ నేతన్నలపై రాజకీయ కక్ష: కేటీఆర్

**సిరిసిల్ల, జనవరి 19 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి):**

సిరిసిల్లలో మెగా పవర్‌లూమ్ క్లస్టర్ ఏర్పాటు విషయంలో కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఆరోపించారు. ఈ మేరకు కేంద్ర వస్త్రాల శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్కు లేఖ రాశారు.

ఎన్నో ఏండ్లుగా మారుతున్న కేంద్ర మంత్రులకు పలు మార్లు లేఖలు రాసినా, వ్యక్తిగతంగా అభ్యర్థించినా సిరిసిల్ల మెగా పవర్‌లూమ్ క్లస్టర్ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కేటీఆర్ లేఖలో పేర్కొన్నారు.



సీపీసీడీఎస్ నిబంధనల ప్రకారం సిరిసిల్లకు అన్ని అర్హతలు ఉన్నాయని కేంద్ర బలగాలే ధృవీకరించినప్పటికీ, ఫైళ్లను పక్కన పెట్టడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మెగా పవర్‌లూమ్ క్లస్టర్ కోసం అవసరమైన భూమి, మౌలిక వసతులు, విద్యుత్, నీటి సదుపాయాలు అన్నింటినీ సమకూర్చినప్పటికీ కేంద్రం స్పందించకపోవడం దురదృష్టకరమని కేటీఆర్ విమర్శించారు. ఇది తెలంగాణ నేతన్నలపై కేంద్రానికి ఉన్న రాజకీయ కక్షకు నిదర్శనమని ఆరోపించారు. రాష్ట్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు, కేంద్రంలో బీజేపీ మంత్రులు ఉన్నప్పటికీ సిరిసిల్ల నేతన్నలకు ఉపయోగం లేకపోవడం ఏమిటని కేటీఆర్ ప్రశ్నించారు. నేతన్నల జీవనోపాధితో ముడిపడిన ఈ అంశాన్ని కేంద్రం ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని నిలదీశారు. వచ్చే కేంద్ర బడ్జెట్‌లో అయినా సిరిసిల్లలో మెగా పవర్‌లూమ్ క్లస్టర్ ఏర్పాటుకు అనుమతివ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ నిర్ణయం తీసుకుంటే వేలాది నేతన్న కుటుంబాలకు ఉపాధి భద్రత లభిస్తుందని, సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు కొత్త ఊపొస్తుందని ఆయన పేర్కొన్నారు.

# సింగరేణి టెండర్లలో భారీ కుంభకోణం

(మొదటి పేజీ తరువాయి)

సింగరేణి టెండర్లలో భారీ కుంభకోణం జరుగుతోందని, ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య వాటాల పంచాయతీలు సాగుతున్నాయని ఆయన ఆరోపించారు. త్వరలోనే మరికొన్ని దిమ్మదిరిగే విషయాలు బయటపెడతామని స్పష్టం చేశారు.

నైనీ బ్లాక్ టెండర్ల రద్దుపై మాట్లాడిన హరీష్ రావు, కాంట్రాక్టు సైట్ విజిట్ విధానం పేరుతో నూతన పద్ధతిని తెచ్చారని అన్నారు. ఈ విధానం తెలంగాణలోనే కాదు, దేశంలో ఎక్కడా లేదని, వెస్ట్రన్ కోల్ ఫీల్డ్, కోల్ ఇండియా సంస్థల్లో కూడా లేదని తెలిపారు. రేవంత్ ప్రభుత్వం వచ్చిన తరువాత 2024లో ఈ విధానాన్ని తీసుకువచ్చారని ఆరోపించారు.

ఈ సైట్ విజిట్ విధానం అమల్లోకి వచ్చిన తరువాత తొలి లబ్దిదారుడు ముఖ్యమంత్రి బంధువు సుజన్ రెడ్డి అని, ఆయన కంపెనీ శోదా కన్స్ట్రక్షన్‌కు సర్టిఫికేట్ ఇచ్చిన వెంటనే మొదటి టెండర్ దక్కిందని హరీష్ రావు పేర్కొన్నారు. ఈ విధానం వచ్చాక సింగరేణిలో ఆరు టెండర్లు ప్లస్ ఏడు శాతం నుంచి ప్లస్ పది శాతం వరకు తమ అనుయాయులకు



కట్టబెట్టారని ఆరోపించారు.

దేశవ్యాప్తంగా ఏ ఓబీ కోల్ బ్లాక్ టెండర్ అయినా మైనస్ పది నుంచి మైనస్ ఇరవై రెండు శాతానికి వెళ్తుందని, గతంలో సింగరేణిలో కూడా మైనస్ ఏడు నుంచి మైనస్ ఇరవై శాతం వరకు టెండర్లు ఉండేవని చెప్పారు. కానీ రేవంత్ ప్రభుత్వం కొత్త విధానం తీసుకొచ్చిన తరువాత అన్ని టెండర్లు ప్లస్ ఏడు నుంచి ప్లస్ పది శాతానికి వెళ్తున్నాయని విమర్శించారు.

భట్టి విక్రమార్క నైనీ బ్లాక్ టెండర్లు మాత్రమే రద్దు చేస్తామని చెప్పారని, మరి మిగతా టెండర్ల పరిస్థితి ఏమిటని హరీష్ రావు ప్రశ్నించారు. ఆన్లైన్ టెండర్లలో దేశంలో ఎవరైనా పాల్గొనవచ్చని, కానీ సైట్ విజిట్ విధానంలో ముందుగానే సింగరేణి నుంచి సర్టిఫికేట్ తెచ్చుకోవాల్సి రావడంతో బెదిరింపులు, అడ్డంకులు సృష్టించి తమ అనుయాయులకు టెండర్లు కట్టబెట్టారని ఆరోపించారు.

గతంలో బీఆర్ఎస్ హయాంలో కాంపిటీటివ్ విధానంలో దక్కిన మైనస్ టెండర్లను రద్దు చేసి, అదే పనులను ప్లస్ ఏడు శాతంతో మళ్లీ అప్పగించారని ఆరోపించారు. వెంకటేషన్ కని, ఎస్ఆర్పీఎసీ టూ శ్రీరాంపూర్, ఎస్ఆర్పీ ఓసీ టూ విస్తరణ వంటి టెండర్లను ఉదాహరణగా పేర్కొన్నారు.

డీజిల్ సరఫరా విధానంలో కూడా కమీషన్ల కోసం మార్పులు చేశారని, సింగరేణి సంస్థకు దీని వల్ల భారీ నష్టం వాటిల్లుతోందని హరీష్ రావు అన్నారు. ఈ వ్యవహారాలన్నీ ముఖ్యమంత్రి సమీప బంధువులు, సన్నిహితుల కనుసన్నల్లోనే జరుగుతున్నాయని ఆరోపించారు.

చీటికి మాటికి సిట్ అంటూ మాట్లాడుతున్న ప్రభుత్వం, నిజాయితీ ఉంటే సీబీఐ విచారణకు అనుమతించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సీబీఐ విచారణకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. రెండేళ్లుగా సింగరేణికి రెగ్యులర్ సీఎండీ లేకపోవడం కూడా ఇలాంటి అడ్డగోలు వ్యవహారాలకు కారణమని విమర్శించారు.

సైట్ విజిట్ విధానాన్ని శాశ్వతంగా రద్దు చేయాలని, డీజిల్ విధానాన్ని పునఃసమీక్షించాలని, సింగరేణికి అర్హత కలిగిన సీనియర్ సీఎండీని నియమించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. సింగరేణి టెండర్ల విషయంలో సీఎం, భట్టి, కోమటిరెడ్డి మధ్య వాటాల పంచాయతీ లేదని చెప్పగలరా అని ఆయన ప్రశ్నించారు. ఈ వ్యవహారాల్లో మధ్యలో ఐఏఎస్ అధికారులు, జర్నలిస్టులు బలి పశువులుగా మారారని కూడా ఆయన ఆరోపించారు.

# తెలంగాణ సమగ్రాభివృద్ధిపై 50 కమిటీలతో తెలంగాణ జాగృతి సమావేశం



(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా కమిటీ సభ్యులు తమ తమ అధ్యయనాల వివరాలను వివరించి ప్రాథమిక నివేదికను సమర్పించారు. వ్యవసాయం, పరిశ్రమలు, ఉపాధి, విద్య, ఆరోగ్యం, సామాజిక న్యాయం, మహిళా సాధికారత, యువత అవకాశాలు, వనరుల వినియోగం వంటి రంగాల్లో ఎదురవుతున్న సవాళ్లు, వాటికి అనుసరించాల్సిన పరిష్కార మార్గాలను నివేదికల్లో ప్రస్తావించినట్లు తెలిపారు.

తెలంగాణ సమగ్రాభివృద్ధికి అవసరమైన బ్లూ ప్రింట్ రూపొందించే పనిలో తెలంగాణ జాగృతి నిమగ్నమై ఉందని ఈ సందర్భంగా వెల్లడైంది. ప్రజల అభిప్రాయాలు, సూచనలను ప్రాతిపదికగా తీసుకుని రాష్ట్ర భవిష్యత్ దిశను నిర్దేశించే విధంగా కార్యాచరణ రూపొందించాలని కమిటీ సభ్యులు సూచించారు.

అలాగే ప్రజాభిప్రాయం మేరకు రాజకీయ పార్టీ ఏర్పాటు దిశగా అడుగులు వేయాలనే అంశాన్ని కూడా వివిధ కమిటీల సభ్యులు తమ నివేదికల్లో ప్రస్తావించినట్లు సమాచారం. తెలంగాణ ప్రయోజనాలను కేంద్రీకరించి, ప్రజల సమస్యలకు స్పష్టమైన పరిష్కారాలు చూపే వేదిక అవసరమని వారు అభిప్రాయపడ్డారు.

ఈ సమావేశం తెలంగాణ జాగృతి చేపడుతున్న అధ్యయనాలకు కీలక మైలురాయిగా నిలిచిందని, త్వరలోనే సమగ్ర నివేదికతో పాటు భవిష్యత్ కార్యాచరణను ప్రజల ముందుకు తీసుకువస్తామని నిర్వాహకులు తెలిపారు.





# వైద్యంతో వనపర్తి ప్రజల మనసులు గెలిచిన డాక్టర్ మాధవ రెడ్డి

◆ జిల్లెల చిన్నారెడ్డి

**వనపర్తి,జనవరి19(తెలంగాణ ముచ్చట్లు):** ప్రజా వైద్యులు డాక్టర్ శ్రీ జిల్లెల మాధవ రెడ్డి సేవలు వనపర్తి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. డాక్టర్ మాధవ రెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా శనివారం ఉదయం కుటుంబ సమేతంగా జయన తిరుమలాపురం గ్రామంలోని వారి వ్యవసాయ భూమిలో ఉన్న డాక్టర్ మాధవ రెడ్డి ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, వారి సతీమణి రమాదేవి, పెద్ద కుమారుడు ఏఐపిసి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ జిల్లెల చిన్నా రెడ్డి మాట్లాడుతూ.. తమ అన్న మాధవ రెడ్డి అతి సామాన్య రైతు కుటుంబంలో జన్మించి, కష్టపడి చదివి డాక్టర్‌గా ఎదిగి వనపర్తి పట్టణంలో ప్రతి ఆదివారం బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించారని గుర్తు చేశారు. వైద్య పరంగా మాధవ రెడ్డి గారు వనపర్తికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.అనంతరం జయన తిరుమలాపురం గ్రామంలోని స్వగృహంలో వృద్ధులు, మహిళలకు శాలువలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లెల ప్రవీణ్ కుమార్ రెడ్డి, వనపర్తి జిల్లా వికలాంగుల కమిటీ అధ్యక్షుడు గంజాయి రమేష్, పర్వతాలు యాదవ్, వనపర్తి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎం. దేవన్న యాదవ్, ఏఐపిసి జిల్లా అధ్యక్షులు నాగార్జున, మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు నరేన్ రాజా అనేరాల్, జగన్మోహన్ రెడ్డి, చరణ్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.





# యువ న్యాయవాదిని సత్కరించిన సోయం వీరభద్రం

**- విద్య ద్వారానే సమాజంలో గౌరవం.**

**అశ్వరావుపేట, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):** స్థానిక మండల పరిధిలోని తిరుమలకుంట గ్రామానికి చెందిన కొనకళ్ల అంకిత ఇటీవల ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా, అశ్వరావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు సోయం వీరభద్రం ఆదివారం అంకిత స్వగృహం వద్ద ఘనంగా శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా సోయం వీరభద్రం మాట్లాడుతూ, విద్య ద్వారానే సమాజంలో గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు. గ్రామానికి చెందిన అంకిత జాతీయ స్థాయి న్యాయ పరీక్షలో విజయం సాధించడం అభినందనీయమని తెలిపారు. న్యాయవాద రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం అంకిత తల్లిదండ్రులు కొనకళ్ల శ్రీనివాసరావు, విజయలక్ష్మిని సత్కరించారు. తదుపరి అశ్వరావుపేట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు జుజ్జూరి వెంకన్నబాబు నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని పరామర్శించారు. అలాగే ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరుమలకుంట గ్రామ పంచాయితీ నుంచి బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయిన మాడి ముత్యాలరావును వారి నివాసంలో కలిసి ఓటమికి గల కారణాలను విశ్లేషించారు. రాజకీయాల్లో గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని సూచిస్తూ ఆయనకు మనోధైర్యం కల్పించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బొల్లికొండ చెన్నారావు, జుజ్జూరి సత్యనారాయణ, యువజన నాయకులు పానుగంటి చెన్నారావు, దాసరి రాజా, సిరి బత్తుల శ్రీనివాసరావు, కోర్సా జోగారావు, పోతురాజు, మోడియం పుల్లయ్య, కుర్సం వెంకటేష్, డెరంగుల చిన్నబాబు, రామకృష్ణ, మడకం ముత్యాలరావు, మధులత, మాడి సీత, అశ్వరావుపేట నియోజకవర్గ యువ రాజకీయ నాయకుడు వాడే వీరస్వామి తదితరులు, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

◆ **ప్రజా మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన**

**మల్కాజిగిరి, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):** మిషన్ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మల్కాజిగిరి జోన్ పరిధిలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా మరుగుదొడ్ల పనితీరు పరిశీలించి, వాటిని వినియోగించాలనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సంచిత్ గంగాధర్ ఐఏఎస్ మల్కాజిగిరిలోని బీఓటీ టాయిలెట్‌ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, పరిసరాల పరిశుభ్రతలో ప్రజల సహకారం కీలకమని అన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జన వల్ల అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మరుగుదొడ్లను ఉపయోగించాలని కోరారు.






ప్రతి షాపు యజమాని చెత్తబుట్టలను వినియోగించాలని, దుకాణాల చెత్తను రోడ్లపై లేదా ఎలక్ట్రికల్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద వేయరాదని సూచించారు. గృహాల నుంచి వచ్చే చెత్తను జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఆటో టిప్పర్‌కు ఇవ్వాలని తెలిపారు. నెలకు రూ.100 చొప్పున సేవా రుసుము చెల్లించి చెత్త రహిత మల్కాజిగిరి జోన్‌గా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు.రోడ్లపై పదే పదే చెత్త వేస్తున్న దుకాణాల యజమానులపై ట్రేడ్ లైసెన్స్ రద్దు చేసి, భారీ జరిమానాలు విధిస్తామని జోనల్ కమిషనర్ హెచ్చరించారు.ఈ సందర్భంగా సర్దార్ పటేల్ నగర్‌లో బహిరంగ చెత్త వేయబడుతున్న ప్రాంతాన్ని పరిశీలించి, కాలనీలో పాదయాత్ర నిర్వహించి స్వచ్ఛ ఆటో టిప్పర్ సేవలపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు.పారిశుధ్యంపై నిర్లక్ష్యం వహించవద్దని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా, డీఈ మహేష్, ఏఈ మౌనిక (ఎస్‌డబ్ల్యూఎం), శానిటరీ సూపర్వైజర్ చింత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

◆ **బీఆర్ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బ**

**ఉప్పల్, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. హబ్సిగూడ డివిజన్‌లో బీఆర్ఎస్‌కు చెందిన పలువురు నేతలు, యువత కాంగ్రెస్ పార్టీలో భారీ సంఖ్యలో చేరారు.హబ్సిగూడ డివిజన్ మాజీ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కంది శ్రావణ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారికి పరమేశ్వర్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు .ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల వల్ల అన్ని వర్గాల ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం పెరుగుతోందని పేర్కొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో శివ, వినోద్ నాయక్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గన్నారం విజయకుమార్, ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర నాయక్ (ధర్మా), 'ఏ' బ్లాక్ సెక్రటరీ మురళీ కృష్ణ ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసు నాయక్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు గుండురాజన్న, హబ్సిగూడ రామాలయం చైర్మన్ చింతలబాబు రావు, ఎస్సీ సెల్ నాయకుడు సోలమన్ బాబు, ఎస్టీ సెల్ నాయకుడు మల్లు నాయక్, జావిద్, డివిజన్ కాంగ్రెస్ సెక్రటరీ సుమన్‌తో పాటు సాయి కుమార్, సాయి కిరణ్, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉమేశ్, రంజిత్, సురేష్, మహేశ్, మధు, రాజేష్, రోహిత్, పృథ్వీ, తిరుమల, సాయి, సునీల్, యాకుబ్, వేణు, గోపి, సిద్ధార్థ్, చింటూ కిరణ్, రాహుల్, సీను, నాగేందర్ తదితరులు ఉన్నారు.

# నాచారం ఈఎస్ఐ ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు చెల్లించాలి




◆ **కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ డిమాండ్**

**నాచారం, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):** నాచారం ఈఎస్ఐ ఆసుపత్రిలో పని చేస్తున్న సుమారు 300 మంది కాంట్రాక్ట్ కార్మికులకు గత ఐదు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం తీవ్ర అన్యాయమని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ విమర్శించారు. కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు.జీతాల చెల్లింపుల కోసం నాచారం ఈఎస్ఐ ఆసుపత్రి వద్ద సోమవారం ఉదయం కాంట్రాక్ట్ కార్మికులు రెండు గంటల పాటు నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎం. నరసింహ మాట్లాడుతూ, ఆక్టివిటీ పేరుతో పనిచేస్తున్న సెక్యూరిటీ, శానిటేషన్ కార్మికులకు సంబంధించిన ఎస్ఆర్ఆర్ కాంట్రాక్టు సంస్థ గత ఐదు నెలలుగా జీతాలు చెల్లించడం లేదని తెలిపారు. ఈ విషయాన్ని పలుమార్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడంతో నిరసనకు దిగాల్సి వచ్చిందన్నారు. అలాగే ఔట్‌సోర్సింగ్ విధానంలో వివిధ కాంట్రాక్టర్ల కింద పనిచేస్తున్న నర్సింగ్ ఆఫీసర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, పారామెడికల్ సిబ్బంది, వార్డు స్టాఫ్‌కు కూడా గత మూడు నెలలుగా జీతాలు అందలేదని పేర్కొన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు, పీఎఫ్, ఈఎస్ఐ చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్లను వెంటనే బ్లాక్‌లిస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.అనేక నెలలుగా పీఎఫ్, ఈఎస్ఐ చెల్లించకపోవడం వల్ల కార్మికులు అత్యవసర సమయాల్లో చట్టపరమైన ప్రయోజనాలు పొందలేకపోతున్నారని, దీనికి కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమే కారణమని ఆయన విమర్శించారు. ఈ నెల 22వ తేదీ వరకు ప్రతిరోజూ రెండు గంటల పాటు ధర్నా కొనసాగిస్తామని, అప్పటికీ సమస్య పరిష్కారం కాకపోతే నిరవధిక సమ్మెకు వెళ్లనున్నట్లు హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వేణు కుమార్, బ్రాంచ్ అధ్యక్షురాలు విక్టోరియా, కాంట్రాక్ట్ కార్మికుల సంఘం బ్రాంచ్ అధ్యక్షులు నర్సింగ్ రావు, లింగమ్మ, సుధ, క్రాంతి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కుషాయిగూడలో నూతన రోడ్డు పనులు ప్రారంభం



**కుషాయిగూడ, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ నియోజకవర్గం కాప్రా సర్కిల్ కుషాయిగూడ రోడ్ నెంబర్-7లో నూతన రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులను బీఆర్ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు నేమూరీ మహేష్ గౌడ్ పరిశీలించారు.ఈ రోడ్డు ఏర్పాటుకు సహకరించిన స్థానిక ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే కుషాయిగూడ రోడ్ నెంబర్-7 పరిధిలో రూ.40 లక్షల వ్యయంతో నాలుగు నూతన రోడ్లకు నిధులు మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు అసోసియేషన్ తరపున మరోసారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని, పార్టీలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తున్నారని కార్యక్రమంలో పాల్గొన్న వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పనగట్ల చక్రపాణి గౌడ్, కోశాధికారి చిత్తుల కిషోర్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ చల్లా వెంకటేష్‌తో పాటు అసోసియేషన్ సభ్యులు పాండాల గణేష్ గౌడ్, సపిడి శ్రీనివాస్ రెడ్డి, దయానంద్, శంకర్ పాల్గొన్నారు. అలాగే స్థానిక సభ్యులు శంషాబాద్ శివారెడ్డి, చిత్తుల దేవేందర్ గౌడ్, వి. నర్సింగ్ గౌడ్, రఘుపతి గౌడ్, అర్జున్ గౌడ్, యాదగిరి, శ్రీకాంత్ రెడ్డి, రాఘవ్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, మహేందర్, లక్ష్మారెడ్డి, శ్రీను, అనిల్, శేఖర్, లోకనాథ్, బాలాజీ, సురేష్ రెడ్డి, హనుమంత్, చిన్నా, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# లింగగూడెం పంచాయతీ ఎన్నికల పిటిషన్‌పై విచారణ



**సత్తుపల్లి, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):** పెనుబల్లి మండలం లింగగూడెం గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల పిటిషన్ సత్తుపల్లి కోర్టులో దాఖలైంది. ఈ పిటిషన్‌పై సోమవారం విచారణ చేపట్టిన కోర్టు, సంబంధిత అధికారులకు ఇంట్రిమ్ ఆర్డర్ జారీ చేసింది. లింగగూడెం గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్ పేపర్లను అధికారులు సత్తుపల్లి కోర్టులో హ్యాండ్ ఓవర్ చేసుకున్నారు.

పిటిషనర్ తరఫున న్యాయవాది లకావత్ ప్రసాద్ వాదనలు వినిపిస్తూ బ్యాలెట్ పేపర్ల పునః లెక్కింపు కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున ఏజీపీ రామచంద్రారెడ్డి కొంత సమయం కావాలని కోర్టును విన్నవించగా, ఇందుకు అంగీకరించిన కోర్టు ఈ నెల 27వ తేదీ వరకు గడువు మంజూరు చేసింది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...





- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం బ్యూరో, జనవరి -19(తెలంగాణ ముచ్చట్లు):** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ* పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. జనవరి 26 నాడు కలెక్టర్ సందేశం తయారి నిమిత్తం ప్రతి శాఖ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి వివరాలు క్లుప్తంగా అందించాలని అన్నారు.

ఏన్కూరు మండలానికి చెందిన మంగిలాల్ ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ నియమాలకు వ్యతిరేకంగా నడుస్తుందని దానిపై చర్యలు తీసుకోవాలని దరఖాస్తు సమర్పించగా జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# 1380 కోట్లతో 81 సోలార్ గ్రామాల ఏర్పాటుకు చర్యలు..





- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- సోలార్ రూఫ్ టాప్ ద్వారా గ్రామస్తులకు ఆదాయం
- పంట పొలాల్లో మిగిలిన గడ్డి కాల్చొద్దు
- బోనకల్ మండలంలోని రావినూతల మోడల్ సోలార్ గ్రామాన్ని ప్రారంభించి, గ్రామస్తులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం

**ఖమ్మం బ్యూరో, జనవరి -19(తెలంగాణ ముచ్చట్లు ) :** పైలెట్ ప్రాజెక్టు క్రింద రాష్ట్ర ప్రభుత్వం 1380 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా 81 సోలార్ గ్రామాల ఏర్పాటు దిశగా చర్యలు తీసుకున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సోమవారం బోనకల్ మండలంలోని రావినూతల మోడల్ సోలార్ గ్రామాన్ని ఎన్.పి.డి.సి.ఎల్. సీఎండి వరుణ్ రెడ్డి, రెడ్కో సీఎండి ఏ. శరత్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి ప్రారంభించి గ్రామస్థులతో మాట్లాడారు.

ఈ సందర్భంగా *డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ* గ్రామంలో ఉన్న ప్రతి ఇంటిపై ప్రభుత్వం పూర్తి ఖర్చు భరిస్తూ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసి ఉత్పన్నమైన విద్యుత్తును సొంత అవసరాలకు వినియోగించుకుంటూ, మిగిలింది గ్రిడ్ కు విక్రయించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టు క్రింద 1380 కోట్ల ఖర్చుతో 81 సోలార్ గ్రామాలను తీసుకోవడం జరిగిందని, ఖమ్మం జిల్లాలో 27 గ్రామాలు ఉండగా, అందులో బోనకల్ మండలంలో ఉన్న అన్ని 22 గ్రామాలను 306 కోట్లతో పైలెట్ ప్రాజెక్ట్ క్రింద ఎంపిక చేశామని అన్నారు.

24 కోట్ల రూపాయలతో రావినూతల గ్రామంలో సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి సోలార్ రూఫ్ టాప్ సంవత్సరానికి 14 వేల యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి చేస్తుందని, అవసరమైన విద్యుత్ మనం వినియోగించు కొని, మిగిలినది గ్రిడ్ కు అమ్ముకుంటే ప్రభుత్వం యూనిట్ కు 2 రూపాయల 57 పైసల చొప్పున చెల్లించడం జరుగుతుందని అన్నారు.

గతంలో ప్రజలు విద్యుత్ బిల్లులు చెల్లించేవారని, నేడు అదే విద్యుత్ శాఖ ప్రజలకు నగదు చెల్లించేలా పథకాన్ని రూపొందించామని అన్నారు. ఈ పథకాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని, అవసరం మేరకు మాత్రమే కరెంట్ వాడుకుంటూ మిగిలిన విద్యుత్తు అమ్మడం ద్వారా ఆదాయం పొందాలని డిప్యూటీ సీఎం సూచించారు.

బోనకల్ మండలంలో ప్రతి రైతుకు వ్యవసాయ పంప్ సెట్ లు కూడా సోలార్ ద్వారా నడిచేలా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పంట ఉత్పత్తితో పాటు విద్యుత్ ఉత్పత్తి ద్వారా కూడా రైతులు ఆదాయం పొందేలా చర్యలు చేపట్టామని అన్నారు. సోలార్ పంప్ సెట్ ను షెడ్ లా కూడా ఉపయోగ పడుతుందని అన్నారు.

పంట పొలాల్లో మిగిలిపోయిన గడ్డిని కాల్చి వేయడం వల్ల పర్యావరణం కలుషితం అవుతుందని, రైతులు ఎవరు దయచేసి పొలాలకు నిప్పు పెట్టవద్దని డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. పర్యావరణ కాలుష్యం వల్ల మన జీవనానికి ప్రమాదం ఏర్పడుతుందని, రైతులు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్త కళల కార్పోరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, విద్యుత్ శాఖ ఎస్ఇ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# మేడ్చల్‌లో అభివృద్ధి–సంక్షేమ సంబరాలు
# 18,506 మహిళలకు చీరల పంపిణీ

- ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

**మేడ్చల్–మల్కాజిగిరి, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):** మేడ్చల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొని శంకుస్థాపనలు, నూతన భవనాల ప్రారంభాలు చేశారు. అలియాబాద్‌లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా ఇంద్రమ్మ శ్రీ శక్తి సంఘాలకు చెందిన 18,506 మంది మహిళలకు చీరల పంపిణీ చేశారు.అలియాబాద్‌లో 5,258 మంది, ఎంసీ పల్లిలో 6,592 మంది, ఎల్లంపల్లిలో 6,656 మంది మహిళలకు చీరలు అందజేశారు. గతంలో అలియాబాద్ మున్సిపల్ పరిధిలో మహిళలకు రూ. 2 కోట్ల 33 లక్షల వడ్డీ లేని రుణాలు అందించామని ఆయన తెలిపారు. మహిళలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని, రానున్న మున్సిపల్ మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కోటాలో పోటీ చేసి రాజకీయ పదవులు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు.అదే విధంగా, మేడ్చల్ జిల్లాలో రూ. 45 లక్షల నిధులతో 900 మంది మైనారిటీ నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ చేసినట్లు తెలిపారు. మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, పేదలు ప్రభుత్వ పథకాలతో స్వయం ఉపాధి సాధించాలని అన్నారు.మేడ్చల్ నియోజకవర్గంలో రూ. 40 కోట్ల నిధులతో మూడు మున్సిపాలిటీల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఇందులో ఎల్లంపేట మున్సిపాలిటీలో రూ. 9.43 కోట్లు, అలియాబాద్‌లో రూ. 15 కోట్లు, మూడు చింతలపల్లిలో రూ. 15 కోట్ల నిధులతో చేపట్టే పనులు ఉన్నాయి. అలాగే, స్వచ్ఛంద సంస్థ నిర్మించిన మూడు చింతలపల్లి ఎమ్మార్వో కార్యాలయ నూతన భవనం, మేడ్చల్ మండల తహసీల్దార్ కార్యాలయం, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను కూడా ప్రభుత్వ చీఫ్ విప్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలోమేడ్చల్-మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, కీసర ఆర్డీవో రాజేష్, డిప్యూటీ కలెక్టర్ మోక్షిత, మూడు చింతలపల్లి ఎమ్మార్వో ఇద్రీస్, మేడ్చల్ ఎమ్మార్వో భూపాల్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కాంతమ్మ, జిల్లా డీఆర్డీవో సాంబశివరావు, సంబంధిత మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# కుషాయిగూడ డిపోలో గవర్నర్‌కు ఉద్యోగుల లేఖ



- పోస్టుకార్డుల ద్వారా చట్టం అమలు చేయాలంటూ వినతి

**కుషాయిగూడ, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):** టీజీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలంటూ గతంలో గవర్నర్ సంతకం చేసి చట్ట రూపం దాల్చినప్పటికీ ఇప్పటివరకు అమలు కాకపోవడంతో ఆర్టీసీ ఉద్యోగులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని కుషాయిగూడ డిపో ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు.కుషాయిగూడ డిపోలో సాజిద్ మహమ్మద్, దుర్గేష్, నరేందర్, బాబు ఆధ్వర్యంలో "ఉద్యోగుల ఆత్మగౌరవం లేక" అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు గవర్నర్‌ను ఉద్దేశించి పోస్టుకార్డుల ద్వారా లేఖలు రాసి చట్టాన్ని తక్షణమే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.టీజీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ గత గవర్నర్ 14092023న ఏసిటీ 70ఎఫ్-2023పై సంతకం చేసి చట్ట రూపం దాల్చినప్పటికీ ఇప్పటివరకు అమలు కాలేదని ఉద్యోగులు తెలిపారు. దీని వల్ల కార్మికులు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కుషాయిగూడ డిపోలో విధులు నిర్వహిస్తున్న సుమారు 520 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సాజిద్ మహమ్మద్ మాట్లాడుతూ, ఆర్టీసీని పూర్తిగా ప్రభుత్వంలో విలీనం చేసే వరకు శాంతియుతంగా, రాజ్యాంగబద్ధమైన నిరసన కార్యక్రమాలతో ముందుకు సాగేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

# ప్రాథమిక పాఠశాల భద్రతకు సీసీ కెమెరాల ఏర్పాటు



- పెద్దమందడి ఎస్సై జలంధర్ రెడ్డి

**పెద్దమందడి,జనవరి19(తెలంగాణ ముచ్చట్లు):** పెద్దమందడి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల భద్రత దృష్ట్యా ఏర్పాటు చేసిన నాలుగు సీసీ కెమెరాలను పెద్దమందడి ఎస్సై జలంధర్ రెడ్డి, దాత జంగం శివ చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. పాఠశాల అవసరాన్ని గుర్తించి అడిగిన వెంటనే స్పందించిన జంగం శివ సుమారు రూ.12,500/ రూ.విలువగల నాలుగు సీసీ కెమెరాలను బహుకరించడం విశేషం.ఈ సందర్భంగా ఎస్సై జలంధర్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో విద్యాసంస్థల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పాఠశాలల భద్రతకు ప్రజల సహకారం ఎంతో అవసరమని, ఈ దిశగా జంగం శివ సేవాభావం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొని దాతకు కృతజ్ఞతలు తెలిపారు.

# శక్తి సాయి నగర్‌లో పోస్ట్ ఆఫీస్ జీరో అకౌంట్ల ప్రారంభం



- 200 మందికి ఖాతాల తీశారు

**మల్లాపూర్, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోస్ట్ ఆఫీస్ జీరో అకౌంట్ పథకం కింద భారతీయ జనతా పార్టీ శక్తి సాయి నగర్ డివిజన్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కౌన్సిల్ మెంబర్ సంగిశెట్టి రవీంద్ర సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించగా, దాదాపు 200 మందికి పైగా లబ్ధిదారులకు జీరో అకౌంట్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు బ్రహ్మచారి రమణ పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సామాన్య ప్రజలకు ఆర్థిక భద్రత కల్పిస్తున్నాయని తెలిపారు.కార్యక్రమం లో డివిజన్ నాయకులు రాజేశ్వర్, పి. లింగం గౌడ్, వేముల శ్రీనివాస్, ముకేశ్ సాగర్, శశిధర్ సాగర్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు సబితా యాదవ్, లలిత (సెక్రెటరీ), పుణ్యవతి, ఉత్కూరి సంధ్యతో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీజేపీ నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

# సమాజ మార్పు కోసం యువత రాజకీయాల్లోకి రావాలి

- టీఆర్పీ జిల్లా యూత్ అధ్యక్షుడు జి. రవికుమార్



**కొత్తకోట,జనవరి19(తెలంగాణ ముచ్చట్లు):** సమాజంలో సానుకూల మార్పు తీసుకురావాలంటే యువత రాజకీయాల్లోకి రావడం ఎంతో అవసరమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షుడు జి. రవికుమార్ అన్నారు. యువత కొత్త ఆలోచనలు, కొత్త నాయకత్వంతో ముందుకు వస్తేనే దేశ ప్రగతికి, ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయవచ్చని ఆయన పేర్కొన్నారు.వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో కొత్తకోట మండలం యూత్ అధ్యక్షులుగా ఎండి. రఫీక్‌ను నియమిస్తూ నియామక పత్రాన్ని జి. రవికుమార్ అందజేశారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు, రాష్ట్ర యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి చంద్రశేఖర్ సూచనలతో ఈ నియామకం చేపట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జి.రవికుమార్ మాట్లాడుతూ.. యువత సంకల్పబలంతో రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల నుంచే కాకుండా చట్టసభల వరకూ యువత ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరం ఉందన్నారు.సమాజ హితాన్ని దృష్టిలో పెట్టుకొని పార్టీ బలోపేతానికి యువ నాయకులు కృషి చేయాలని సూచించారు.నూతనంగా నియమితులైన మండల యూత్ అధ్యక్షుడు ఎండి. రఫీక్ మాట్లాడుతూ.. పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, యువతను చైతన్యపరచేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

# భగాయత్‌లో మౌలిక వసతుల సమస్యలు పరిష్కరించాలి



- స్పోర్ట్స్ కాంప్లెక్స్, కమ్యూనిటీ హాల్ నిర్మించాలి
- హెచ్‌ఎండీఏ కమిషనర్‌ను కోరిన పరమేశ్వర్‌రెడ్డి

**ఉప్పల్, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ భగాయత్‌లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌ను కోరారు.

సోమవారం ఆయన హెచ్‌ఎండీఏ కమిషనర్‌ను కలసి భగాయత్‌లోని సమస్యలపై వినతిపత్రం అందజేశారు.భగాయత్ హెచ్‌ఎండీఏ లేఅవుట్ ఫేజ్-1, ఫేజ్-2లలో రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని, డ్రైనేజీ వ్యవస్థకు సరైన అవుట్‌లెట్‌లు లేకపోవడంతో పలు ప్రాంతాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన వివరించారు. అలాగే లేఅవుట్‌లో అవసరమైన ఇతర మౌలిక వసతులు కూడా ఇప్పటికీ కల్పించలేదని పేర్కొన్నారు.అదేవిధంగా లేఅవుట్‌లో ఇప్పటివరకు స్పోర్ట్స్ కాంప్లెక్స్, కమ్యూనిటీ హాల్ నిర్మించలేదని, ఇటీవల వాటర్ వర్క్స్ విభాగం చేపట్టిన పైప్‌లైన్ పనుల కారణంగా ఇప్పటికే ఉన్న రోడ్లు మరింత దెబ్బతిన్నాయని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.కాబట్టి భగాయత్‌లో రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల కల్పనతో పాటు స్పోర్ట్స్ కాంప్లెక్స్, కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని పరమేశ్వర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

# పెద్దమందడి ఎస్సై జలంధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నాయకులు



**పెద్దమందడి,జనవరి19(తెలంగాణ ముచ్చట్లు):** పెద్దమందడి మండలానికి నూతనంగా నియమితులైన ఎస్సై జలంధర్ రెడ్డి ని బీజేపీ పార్టీ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకునే చర్యలకు తమ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. అలాగే బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎస్సై జలంధర్ రెడ్డిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు ముప్పూరి చెన్నయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు తిరుపతయ్య, జిల్లా కౌన్సిల్ నెంబర్ రామ్ నరేష్ యాదవ్ పాల్గొన్నారు. ప్రజల భద్రత, శాంతియుత వాతావరణం కోసం పోలీసు శాఖతో సమన్వయంగా పనిచేయాల్సిన అవసరం ఉందని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.నూతన ఎస్సై జలంధర్ రెడ్డి మాట్లాడుతూ.. మండలంలో చట్టసువ్యవస్థలను కట్టుదిట్టంగా అమలు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని, ప్రజాప్రతినిధుల సహకారంతో శాంతి భద్రతలు మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.





# డాక్టర్ మాధవ రెడ్డి జీవితం నేటి వైద్యులకు స్ఫూర్తిదాయకం

## డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**వనపర్తి,జనవరి19(తెలంగాణ ముచ్చట్లు):** ప్రస్తుత కాల వైద్యులకు ప్రజా వైద్యులు డాక్టర్ జిల్లెల మాధవ రెడ్డి జీవితం స్ఫూర్తిదాయకంగా నిలవాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. డాక్టర్ మాధవ రెడ్డి వర్ధంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించిన డాక్టర్ జిల్లెల మాధవ రెడ్డి స్మారక ఫుట్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ టోర్నమెంట్‌ను రాష్ట్ర క్రీడలు-పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి, రాష్ట్ర ఏఐపిసి అధ్యక్షులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధవ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.డాక్టర్ చిన్నారెడ్డి మాట్లాడుతూ..వనపర్తి జిల్లా గోపాల్‌పేట్ మండలం జయన్న తిరుమలాపురం గ్రామానికి చెందిన సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన మాధవ రెడ్డి కష్టపడి చదివి ఎంబిబిఎస్, ఎంఎస్, ఎంసీహెచ్ పూర్తి చేసి ప్రముఖ న్యూరో సర్జన్‌గా ఎదిగారని తెలిపారు. హైదరాబాద్‌లో ఉన్నత స్థాయి వైద్య సేవలు అందిస్తూనే ప్రతి శనివారం, ఆదివారాలు వనపర్తికి వచ్చి వందలాది పేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందించడం ఆయన జీవిత లక్ష్యమని చెప్పారు. తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించాలనే తపనతో ప్రజల గుండెల్లో నిలిచిపోయారని పేర్కొన్నారు.మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. మాధవ రెడ్డి వనపర్తి ప్రాంతానికి గర్వకారణమని, ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.నేటి వైద్యులు ఆయన సేవా దృక్పథాన్ని ఆదర్శంగా తీసుకొని పేద ప్రజలకు సేవ చేయాలని పిలుపునిచ్చారు.వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి మాట్లాడుతూ.. మాధవ రెడ్డి సేవలకు గుర్తుగా భవిష్యత్తులో ఈ ప్రాంతానికి వచ్చే ఏదైనా గొప్ప వైద్య సంస్థకు ఆయన పేరు పెట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతామని, వనపర్తి పట్టణంలో విగ్రహ స్థాపనకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ఐడిబిఐ బ్యాంక్ నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణ

- గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్

**మల్లాపూర్, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ అంజి గౌడ్ ఫర్నిచర్స్ వద్ద ఐడిబిఐ బ్యాంక్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని క్యాలెండర్లను ఆవిష్కరించారు. స్థానిక వ్యాపారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యుల భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం బ్యాంకింగ్ సేవలు-ప్రజల మధ్య అనుబంధాన్ని మరింత బలపరిచేలా సాగింది.ఈ సందర్భంగా ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్ భార్గవి, మల్లాపూర్ సీనియర్ నాయకులు అంజి గౌడ్, బెల్లం గట్టయ్య, కోయలకొండ రాజేష్, రాజు ముదిరాజ్, రాకేష్ గౌడ్, నాగరాజ్ గౌడ్, సాయి గౌడ్‌తో పాటు మల్లాపూర్ మహిళా సంఘాల నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.






# పెద్దమందడి ప్రాథమిక పాఠశాలకు నిఘా కెమెరాల బహుకరణ

- సేవాభావానికి ప్రశంసలు తెలిపిన ఎస్సై జలంధర్ రెడ్డి

**పెద్దమందడి, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):** పెద్దమందడి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎనిమిదవ వార్డు సభ్యులు జంగం శివ సహకారంతో ఏర్పాటు చేసిన నిఘా కెమెరాలను సోమవారం ముఖ్య అతిథిగా హాజరైన పెద్దమందడి ఎస్సై జలంధర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై జలంధర్ రెడ్డి మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, నిందితుల గుర్తింపులో నిఘా కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకోవడంలో, ప్రశాంతమైన వాతావరణాన్ని నెలకొల్పడంలో నిఘా కెమెరాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం నిఘా కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాత జంగం శివ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుడుకుంట్ల వెంకటస్వామి , మాజీ వార్డు సభ్యులు రామాంజనేయులు , ప్రస్తుత నాలుగో వార్డు సభ్యులు తన్వీర్ అహ్మద్,వాకిటి నరేష్ , గ్రామ పంచాయితీ కార్యదర్శి దిలీప్ రెడ్డి , పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి,జనవరి19(తెలంగాణ ముచ్చట్లు):** మహిళల ఆర్థికాభివృద్ధితో పాటు అన్ని రంగాల్లో సాధికారత సాధించాలన్న లక్ష్యంతో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.మహిళా శక్తి సంబరాల కార్యక్రమంలో భాగంగా సోమవారం వనపర్తి పట్టణంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్, పెబ్బేరు పట్టణంలోని సహారా ఫంక్షన్ హాల్‌లలో నిర్వహించిన కార్యక్రమాల్లో మహిళా స్వయం సహాయక సంఘాలకు వనపర్తిలో రూ.1 కోటి 20 లక్షలు, పెబ్బేరులో రూ.15 లక్షల 50 వేల వడ్డీ లేని రుణాలకు సంబంధించిన చెక్కులు అందజేశారు.అదేవిధంగా ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంపు, అమ్మ ఆదర్శ పాఠశాలలు, ముందస్తుగా పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు, వసతి గృహాల విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించిందన్నారు. మహిళల స్వయం ఉపాధికి క్యాంటీన్లు, డీజిల్ బంకులు, ఆర్టీసీ బస్సుల నిర్వహణలో భాగస్వామ్యం కల్పించి నెలకు ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. రేషన్ కార్డుల మంజూరు, సన్నబియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, నిరుద్యోగులకు ఉద్యోగాలు, వనపర్తి పట్టణ అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే సాధ్యమయ్యాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పిసిసి సభ్యులు శంకరప్రసాద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# 1962 పశు సంచార వాహన సిబ్బందికి అభినందనలు.!

- డిస్టోషియా సమస్యతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న గొర్రెకు సకాలంలో వైద్యం.






**సత్తుపల్లి, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):** కల్లూరు మండలం పడమటి లోకారం గ్రామంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న గొర్రెకు సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన 1962 పశు సంచార వాహన సిబ్బంది సకాలంలో వైద్యం అందించి ప్రాణం కాపాడారు. పడమటి లోకారం గ్రామానికి చెందిన రైతు పర్వత వీరభద్రరావుకు చెందిన గొర్రెకు డిస్టోషియా (కడుపులో శిశువు మృతి చెంది ఉబ్బిపోవడం) సమస్య తలెత్తింది. రెండు రోజుల క్రితం గొర్రె బురదలో కూరుకుపోవడంతో కడుపులోని శిశువు చనిపోయి, గొర్రె నడవలేని స్థితికి చేరుకుంది. ఈ విషయమై సమాచారం అందుకున్న సత్తుపల్లి పశు సంచార (1962) వాహన సిబ్బంది పేరా వెట్ మల్లెల్ల జగదీష్, కెప్టెన్ (డ్రైవర్) మహాకవి, వైద్య సహాయకుడు షేక్ సుభాని హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. అక్కడికక్కడే అత్యవసర వైద్యం అందించి, కడుపులో మృతి చెందిన శిశువును సురక్షితంగా బయటకు తీసి గొర్రె ప్రాణాన్ని కాపాడారు. సకాలంలో స్పందించి మూగజీవ ప్రాణం కాపాడిన పశు సంచార వాహన సిబ్బందిని పడమటి లోకారం గ్రామస్తులు, రైతు పర్వత వీరభద్రరావు అభినందించారు. అలాగే ఖమ్మం జిల్లా పశు సంచార (1962) వాహనాల మేనేజర్ అవులూరి దుర్గాప్రసాద్, మూడు జిల్లాల పశు సంచార (1962) వాహనాల ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ నజీరుద్దీన్ కూడా సిబ్బందిని అభినందించారు.

# అలవాటైన నీచ రాజకీయం... కాలనీ ఎన్నికలపై దొంగ ఓట్ల ప్రయోగం

- ఈస్ట్ గాంధీ నగర్ కాలనీ ఎన్నికల్లో మహిళల ప్యానల్‌పై కుట్ర – పోతంశెట్టి రేఖ ఆరోపణ





**నాగారం, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ పరిధిలోని ఈస్ట్ గాంధీ నగర్ కాలనీలో ఇటీవల నిర్వహించిన కాలనీ అసోసియేషన్ ఎన్నికలు పూర్తిగా పక్షపాతంగా, మోసపూరితంగా జరిగాయని అధ్యక్ష అభ్యర్థి పోతంశెట్టి రేఖ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈస్ట్ గాంధీ నగర్ కాలనీలో సుమారు 800కు పైగా కుటుంబాలు నివసిస్తున్నాయని, ఇప్పటివరకు కాలనీ కార్యవర్గంలో మహిళలకు ఎలాంటి ప్రాతినిధ్యం కల్పించలేదని ఆమె తెలిపారు. మహిళలకు సముచిత స్థానం కల్పించాలనే ఉద్దేశంతో తాను సహా 12 మంది మహిళలు కాలనీ కమిటీ ఎన్నికల్లో పోటీ చేశామని చెప్పారు. మహిళల ప్యానల్ గెలుపు ఖాయమని తెలిసిన కొంతమంది మాజీ రాజకీయ నాయకులు—ఒక మాజీ కౌన్సిలర్, మాజీ ఎంపీపీ, ఇద్దరు మాజీ వార్డు మెంబర్లు, ఓటమి పాలైన కౌన్సిలర్, ఒక మాజీ కో ఆప్షన్ మెంబర్ కలిసి—దొంగ ఓట్లకు పాల్పడ్డారని ఆరోపించారు. చనిపోయిన వారి పేర్లతో, విదేశాలకు వెళ్లిన వారి పేర్లతో, ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి పేర్లతో పెద్ద సంఖ్యలో నకిలీ ఓట్లు వేయించి, మాదిరెడ్డి వెంకట్ రెడ్డి మద్దతుతో సత్యం సాగర్ ప్యానల్ గెలుపును ఖాయం చేశారని ఆమె పేర్కొన్నారు. ఈ దొంగ ఓట్ల అంశాన్ని ఎన్నికల కమిటీ దృష్టికి తీసుకెళ్లినా, కమిటీ రాజకీయ ఒత్తిళ్లకు లోబడి స్పందించలేదని పోతంశెట్టి రేఖ విమర్శించారు. ఎన్నికల మధ్యలోనే అనేక నకిలీ ఓట్లు గుర్తించి ఎన్నికలను వాయిదా వేయాలని కోరినా, మొండి వైఖరితో ఎన్నికలను కొనసాగించి ఫలితాలు ప్రకటించారని ఆరోపించారు.

రాత్రికి రాత్రి మద్యం, డబ్బులు పంచి ఓటర్లను ప్రభావితం చేశారని, మహిళలను తక్కువగా చూసే ధోరణితో ఏకపక్షంగా ఎన్నికలు నిర్వహించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలను తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు స్పష్టం చేశారు. తనకు వచ్చిన ఓట్లను స్వాగతిస్తున్నానని, ఈ పోరాటాన్ని తమ విజయం గా భావిస్తున్నానని పోతంశెట్టి రేఖ తెలిపారు. తనను నమ్మి తోడుగా నిలిచిన ప్యానల్ సభ్యులు, ఓటర్లకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ కాలనీ సంక్షేమం కోసం పోరాడతానని ప్రకటించారు. ఈ ఎన్నికల అక్రమాలపై న్యాయపోరాటానికి సిద్ధంగా ఉన్నామని, అవసరమైతే కోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. ఈ అంశాన్ని అన్ని సామాజిక మాధ్యమాలు, టీవీ చానళ్లు, పత్రికల్లో ప్రచురించాలని మీడియా మిత్రులను కోరారు.

# నేడు సత్తుపల్లిలో ఈద్గాహ్ ప్రహరీ గోడ, మసీదు షెడ్ పనులకు శంఖుస్థాపన

- ముస్లింల సుదీర్ఘ పెండింగ్ సమస్యలకు పరిష్కారం.
- అభివృద్ధి పనులు ప్రారంభించనున్న ఎమ్మెల్యే.





**సత్తుపల్లి, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):** సత్తుపల్లి పట్టణంలోని జవహర్ నగర్ ఈద్గాహ్ చుట్టూ నూతన ప్రహరీ గోడ నిర్మాణం, యన్‌టీఆర్ కాలనీ మసీదు వద్ద షెడ్ నిర్మాణం పనులకు నేడు మంగళవారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే మట్టా రాగమయి శంఖుస్థాపన చేయనున్నారు. ఈ అభివృద్ధి పనులు సుమారు రూ.50 లక్షల వ్యయంతో చేపట్టనున్నారు. ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యలకు ఎమ్మెల్యే చొరవతో పరిష్కారం లభించనుంది. ఇటీవల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ జవహర్ నగర్ ఈద్గాహ్‌ను పరిశీలించి, ముస్లిం పెద్దలతో చర్చలు జరిపారు. ప్రహరీ గోడ నిర్మాణానికి సంబంధించి అర్జీ స్వీకరించిన అనంతరం, ఎమ్మెల్యే మట్టా రాగమయి కృషితో పనులు ప్రారంభం కానున్నాయి. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి, పరిసర ప్రాంతాల ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జామే మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, కార్యదర్శి మహ్మద్ కమల్ పాషా కోరారు.

# మైనార్టీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ





- ఎమ్మెల్సీ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు



**మేడ్చల్, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఇందిరమ్మ మహిళా పథకం కింద మేడ్చల్ నియోజకవర్గంలోని మైనార్టీ వర్గాల మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రేటర్ హైదరాబాద్ మేడ్చల్ జీహెచ్ఎంసీ పరిధిలోని అత్వెల్లి జీఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా వారీగా 900, మేడ్చల్ నియోజకవర్గానికి 200 ఉచిత కుట్టు మిషన్లు మంజూరు చేసిన సందర్భంగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు. అలాగే టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజీబ్ బుద్దీన్ తదితర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ మహిళా పథకం ద్వారా మైనార్టీ వర్గాల మహిళలకు ఆర్థిక భద్రతతో పాటు వృత్తి నైపుణ్యాలు పెరుగుతాయని, నిరుద్యోగ మహిళలు ఈ పథకం ద్వారా ఎక్కువగా లబ్ధి పొందుతారని పేర్కొన్నారు. పేద వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆయన అన్నారు.

# కల్లూరు మండలంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ.!




- మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.
- ఎమ్మెల్యే మట్టా రాగమయి.

**సత్తుపల్లి, జనవరి (తెలంగాణ ముచ్చట్లు):** కల్లూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకం కింద చీరల పంపిణీ కార్యక్రమం సోమవారం కల్లూరు మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు చీరలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పేద మహిళలకు అవసరమైన సంక్షేమ పథకాలను అందుబాటులోకి తీసుకొచ్చి, వారి జీవితాల్లో ఆత్మవిశ్వాసం నింపడమే ఉద్దేశ్యమని పేర్కొన్నారు. మహిళలు స్వావలంబనతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని చెప్పారు. కల్లూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని చీరలను స్వీకరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల తమ కుటుంబాలకు భరోసా కలుగుతోందని మహిళలు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఈస్ట్ గాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సత్యసాగర్ ఎన్నిక



**నాగారం, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):** మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా, కీసర మండలం ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ పరిధిలోని ఈస్ట్ గాంధీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో జి. సత్యసాగర్ ప్యానెల్ (గ్యాస్ స్టవ్ గుర్తు) భారీ మెజారిటీతో విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా జి. సత్యసాగర్, ఉపాధ్యక్షులుగా కేఎల్. రంగారాయుడు, టి. లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా ఏం. సాయి ప్రసాద్ రెడ్డి, కోశాధికారిగా ఎన్. నవీన్ కుమార్, కార్యదర్శులుగా ఏ. పుల్లారావు, ఎస్.కే. ఇస్మాయిల్ ఎన్నికయ్యారు. విజయం అనంతరం నూతన అధ్యక్షుడు జి. సత్యసాగర్ మాట్లాడుతూ, తమపై నమ్మకం ఉంచి గెలిపించిన కాలనీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి పక్షపాతం లేకుండా కాలనీ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు కే. అంజిరెడ్డి, కే. బాల మల్లేష్, కే. కొండల్ రెడ్డి, ఎల్. లక్ష్మణ్, ఆర్.

# నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత



**కీసర, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):** ఫీడర్ నిర్వహణ, పీఎంఐ పనులు మరియు చెట్ల కొమ్మల నరికివేత కారణంగా నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు కీసర విద్యుత్ శాఖ ఏఈ ఎస్. మురళి కృష్ణ తెలిపారు. నాగారం సబ్ స్టేషన్ నుంచి 11 కేవీ బండ్లగూడ ఫీడర్ పరిధిలో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదు. ఈ ఫీడర్ పరిధిలో కేఎస్ఆర్ టౌన్‌షిప్, సాయి రత్న కాలనీ, అరుంధతి కాలనీ, గౌరీప్రియ నగర్, అనిషా ఎన్‌క్లేవ్, ఎస్ఎంహెచ్ కుటీర్ ప్రాంతాలు ఉన్నాయి. అలాగే రాంపల్లి దయారా సబ్ స్టేషన్ నుంచి 11 కేవీ బర్షిగూడ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. ఈ ఫీడర్ పరిధిలో బర్షిగూడ గ్రామం, బోగారం, ఏజీఎల్ సర్వీసెస్, రాంపల్లి దయారా గ్రామం, కేఎల్ఆర్ ఇండస్ట్రియల్ ఏరియా, లాలంగుడ-రాంపల్లి దయారా ప్రాంతాలు ఉన్నాయి. విద్యుత్ సరఫరా నిలిపివేతకు వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు కోరారు. కీసర విద్యుత్ శాఖ ఏఈ ఎస్. మురళి కృష్ణ తెలియజేశారు.

# లక్షా 98 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాధనకు ప్రణాళికలు.....





- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 74 వేల 163 కోట్ల రూపాయలు ఖర్చు చేశాం
- పేదల సంక్షేమానికి 47 వేల 710 కోట్లు ఖర్చు
- చింతకాని మండలం వందనం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం

**ఖమ్మం బ్యూరో, జనవరి -19(తెలంగాణ ముచ్చట్లు ):** ఖమ్మం జిల్లాలో లక్షా 98 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాధనకు ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క సోమవారం చింతకాని మండలం వందనం గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.

2500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు 35 కోట్ల 75 లక్షలతో చేపట్టిన కొదుమూరువందనం ఎత్తిపోతల రెండవ విడత పనులకు, వందనం గ్రామంలో ఎస్సి కాలనీలో కోటి 85 లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్ల పనులకు, ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి వందనం పుట్టకోట జెడ్పీ రోడ్డు వరకు 3 కోట్ల 50 లక్షలతో చేపట్టనున్న బీ.టి రోడ్డు నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా *డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ* కొదుమూరు వందనం లిఫ్ట్ పనులు గతంలో పూర్తి చేసి 2500 ఎకరాలకు 2013 ప్రాంతంలో సాగు నీరు అందించామని అన్నారు. చింతకాని మండలం చుట్టు నాగార్జున సాగర్ నీళ్ళు ఉన్నప్పటికి కొదుమూరు, వందనం రైతులు సాగు నీరు అందక ఇబ్బందులు పడ్డారని, వీరి ఆవేదన పరిశీలించి 2009 లో ఇచ్చిన మాట ప్రకారం అప్పట్లో మొదటి విడత లిఫ్ట్ పూర్తి చేశామని అన్నారు.

కొదుమూరు వందనం లిఫ్ట్ కారణంగా ఎండాకాలంలో కూడా నీరు అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మరో 2,500 ఎకరాలకు సాగునీరు అందించేందుకు కొదుమూరు వందనం లిఫ్ట్ రెండవ ఫేజ్ కు శ్రీకారం చుట్టామని అన్నారు.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట గత పాలకులు పేద ప్రజలను మోసం చేశారని, ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నిర్వహించిన పాదయాత్రలో ప్రతి గ్రామంలో ప్రజలు ఇండ్ల కోసం తాపత్రయం పడటం గమనించి అధికారంలోకి రాగానే 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను 22 వేల 500 కోట్ల రూపాయలతో మంజూరు చేసామని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలని, ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపులు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. జిల్లాలో 2 లక్షల 79 వేల ఎకరాల ఆయకట్టు ఉమ్మడి రాష్ట్రంలో కల్పించామని అన్నారు.

ప్రజా ప్రభుత్వం నేడు మరో లక్షా 98 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాధించేందుకు ప్రణాళికలు తయారు చేశామని అన్నారు. మున్నేరు పాలేరు లింకు కెనాల్ ద్వారా లక్షా 38 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, జవహర్ లిఫ్ట్ క్రింద 33 వేల 25 ఎకరాలు, రాజీవ్ ఫీడర్ కెనాల్ ద్వారా 23 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, కొదుమూరు వందనం లిఫ్ట్ ద్వారా 2500 ఎకరాలు, మంచుకొండ లిఫ్ట్ ద్వారా 2412 ఎకరాల ఆయకట్టుకు నీళ్ళు అందించే పనులు చేపట్టామని అన్నారు.

నేడు రైతులకు మేలు చేసేందుకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు, వ్యవసాయానికి 24 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్, సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్, రైతు భరోసా, రైతు బీమా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగంపై గత 2 సంవత్సరాల కాలంలో ప్రజా ప్రభుత్వం 74 వేల 163 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, చేయూత ఫించన్, వడ్డీ లేని రుణాలు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, గృహ జ్యోతి, సన్న బియ్యం వంటి వివిధ సంక్షేమ పథకాలకు 47 వేల 710 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా మన విద్యార్థులు చదువుకోవాలని 100 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు చేశామని, మధిర లో 25 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, రాబోయే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

మధిర అసెంబ్లీ 5 మండలాల పరిధిలో కట్టలేరు, మున్నేరు, వైరా నది జలాలు వృథాగా పోకుండా ఆనకట్టలు కట్టిస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రజల స్థితిగతులు మెరుగవ్వాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో మహిళలకు 5 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం అందజేస్తున్నదని అన్నారు.

మహిళలు ఆత్మగౌరవంతో ఉండే విధంగా ఇందిరమ్మ చీరలను ప్రత్యేకంగా డిజైన్ చేయించి ఇంటింటికీ పంపిణీ చేశామని అన్నారు. 96 లక్షల కుటుంబాలకు రేషన్ షాపుల ద్వారా ప్రతి సభ్యుడికి ఉచితంగా నెలకు 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉన్నంత వరకు ఎటువంటి రాబందులు, గద్దలు ప్రజా సొమ్ము కాజేయకుండా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 35 కోట్ల వ్యయంతో కొదుమూరువందనం ఎత్తిపోతల రెండవ విడత పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని, ఈ ప్రాజెక్టు పూర్తి చేయడం వల్ల 2500 ఎకరాల ఆయకట్టుకు అదనంగా సాగునీరు అందుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టును అతి తక్కువ కరెంటు ఖర్చుతో గ్రావిటీ ద్వారా అధికంగా పొలాలకు సాగునీరు అందేలా డిజైన్ చేశామని, ఈ ప్రాజెక్టు కొదుమూరు గ్రామ రైతులకు బాగా ఉపయోగపడుతుందని అన్నారు.

కొదుమూరు వందనం ఎత్తిపోతల పథకం రెండవ విడత పనులు త్వరగా పూర్తయ్యే విధంగా ఇరిగేషన్ అధికారులు మానిటరింగ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతు సంక్షేమంలో భాగంగా పెద్ద ఎత్తున ధాన్యం మద్దతు ధరకు కొనుగోలు చేస్తూ డబ్బులు రైతుల ఖాతాలో జమ చేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఇరిగేషన్ ఈఎన్సి రమేష్, ఇరిగేషన్ ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఏఎంసి చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు, సిపిఓ ఏ శ్రీనివాస్, పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి నవీన్ బాబు, జిల్లా మైనారిటీ అధికారి ముజాహిద్, వందనం సర్పంచ్ ఆవుల నాగేశ్వర రావు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ ఇంటలెక్చువల్ సమావేశంలో జిగ్నేష్ మేవానీకి ఘన సన్మానం

**హైదరాబాద్, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):** రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రితం అధ్యక్షతన నిర్వహించిన ఎస్సీ ఇంటలెక్చువల్ సమావేశం ఘనంగా జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గుజరాత్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, వడ్గం నియోజకవర్గ ఎమ్మెల్యే జిగ్నేష్ మేవానీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను మేడ్చల్ జిల్లా ఎస్సీ విభాగం చైర్మన్ పత్తి కుమార్ శాలువాతో ఘనంగా సన్మానించారు. సమావేశంలో జిగ్నేష్ మేవానీ మాట్లాడుతూ, ఎస్సీ వర్గాల హక్కులు, విద్య, ఉపాధి అవకాశాల కోసం నిరంతర పోరాటం అవసరమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం సాధనలో ఇంటలెక్చువల్స్ కీలక పాత్ర పోషించాలన్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఎస్సీ వర్గానికి చెందిన అనేక మంది ఇంటలెక్చువల్స్ పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు.



## వేగ నియంత్రణతోనే ప్రాణ రక్షణ

- హసన్ పర్తి ఎస్సై దేవేందర్.

**హసన్‌పర్తి,జనవరి 10 (తెలంగాణ ముచ్చట్లు):** వేగ నియంత్రణతోనే ప్రాణ రక్షణ సాధ్యమని హసన్‌పర్తి అడ్మిన్ ఎస్ఐ దేవేందర్ వాహనదారులకు సూచించారు. సోమవారం గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తిలో "సురక్షితంగా జీవించండి ఇంటికి చేరుకోండి" అనే నినాదంతో రోడ్డు భద్రతా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడానికి, ప్రయాణ సమయంలో భద్రతను పాటించడానికి తెలంగాణ పోలీసులు 'అరైవ్ అలైవ్' ప్రచారాన్ని ప్రారంభించారని అన్నారు. ప్రతి వాహనదారుడు సురక్షితమైన డ్రైవింగ్ చేయగలిగితేనే ప్రయాణికులు, వాహనదారుడికి రక్షణ ఉంటుందన్నారు. వాహనాలు నడిపేటప్పుడు వేగాన్ని నియంత్రించుకోవడమే కాకుండా నిబంధనలు పాటించాలన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు ఇతర వాహనాన్ని ఓవర్టేక్ చేయకుండా వేగ నియంత్రణ పాటిస్తే తప్పకుండా ప్రమాదాలను నియంత్రించవచ్చు అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ఎటువంటి ప్రమాదాలు లేకుండా సురక్షితంగా వాహనదారులు ఇంటికి చేరడమే కాకుండా తోటి ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు వాటిల్లదని ఇంట్లో కుటుంబ సభ్యులు సంతోషంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు శీలం రవి, మల్లికార్జున్, కాంగ్రెస్ 66వ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, కాంగ్రెస్ నాయకుడు జన్ను రవీందర్,ఎర్రగట్టు దేవస్థానం చైర్మన్ అరెల్లి వెంకటస్వామి,ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సోడశపల్లిలో డ్రైనేజ్ శుభ్రతకు ముందుకొచ్చిన వార్డ్ మెంబర్ మేక రవి

**వేలేరు, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):** హనుమకొండ జిల్లాలోని వేలేరు మండలం సోడశపల్లి గ్రామం నాలుగో వార్డులో సైడ్ డ్రైనేజ్‌లో మురికి నీరు నిల్వ ఉండటంతో తీవ్ర దుర్వాసన ఏర్పడింది. ఈ పరిస్థితిని గమనించిన నాలుగో వార్డ్ మెంబర్ మేక రవి శుక్రవారం ఉదయం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి డ్రైనేజ్‌ను పూర్తిగా శుభ్రం చేశారు. ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా పరిష్కరించాలనే ఉద్దేశంతో ఆయన చూపిన చొరవకు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు ఇలాంటి సేవాభావంతో ముందుకు వస్తే గ్రామాల్లో అభివృద్ధి వేగంగా సాగుతుందనే అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో బాధ్యతాయుతమైన నాయకత్వం అవసరమని గ్రామ ప్రజలు పేర్కొన్నారు.



## విద్యుత్ చట్ట సవరణ బిల్లుకు కేంద్రం సిద్ధం

విద్యుత్ పంపిణీ రంగంలో సంస్కరణలకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. రాబోయే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే విద్యుత్ చట్ట సవరణ బిల్లును తీసుకొస్తామని కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ వెల్లడించారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన దీనిపై మాట్లాడారు. విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకొచ్చి అప్పుల ఊబిలో కూరుకుపోయిన విద్యుత్ పంపిణీ సంస్థలను తిరిగి గాడిన పెట్టడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని మంత్రి పేర్కొన్నారు.

కొన్నేళ్లుగా నష్టాల్లో కూరుకుపోయిన విద్యుత్ పంపిణీ సంస్థలు గత ఆర్థిక సంవత్సరం (2024-25) రూ. 2701 కోట్ల లాభాలను ఆర్జించాయని మంత్రి తెలిపారు. ఇంకా 50 డిస్కమ్‌లు ఇంకా నష్టాల్లోనే ఉన్నాయన్నారు. అన్ని డిస్కమ్‌లను లాభాల బాట పట్టించడమే ఈ బిల్లు ప్రధాన లక్ష్యమన్నారు. రాబోయే బడ్జెట్ సమావేశాల్లోనే ఈ బిల్లును తీసుకొస్తామని, డిస్కమ్‌లు ఎప్పటికప్పుడు చెల్లింపులు అందుకుంటాయని పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనపై రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. ఈ బిల్లును ఆల్ ఇండియా పవర్ ఇంజినీర్స్ ఫెడరేషన్ (ఏఐపీఈఎఫ్) వ్యతిరేకిస్తోంది. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించాలని కేంద్రం చూస్తోందని ఏఐపీఈఎఫ్ ఛైర్మన్ శైలేంద్ర దుబే విమర్శించారు.

## ఎన్ఎఫ్‌సీ ఆర్ఓబి వెడల్పు పెంపుపై ఎంపీ ఈటల రాజేందర్‌కు ఎమ్మెల్యే వినతి పత్రం

**ఉప్పల్, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):** ఎన్ఎఫ్‌సీ రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబి) వెడల్పు పెంపు అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డితో కలిసి మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను శామీర్‌పేటలోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా బ్రిడ్జి వెడల్పు పెంపుకు సంబంధించిన వినతిపత్రాన్ని ఎంపీకి అందజేశారు.ఈ విజ్ఞప్తికి స్పందించిన ఎంపీ ఈటల రాజేందర్, సంబంధిత అధికారులతో త్వరలోనే కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ,"ఈ వంతెనను సుమారు 45 సంవత్సరాల క్రితం అప్పటి అవసరాలకు అనుగుణంగా నిర్మించారు. ప్రస్తుతం ప్రాంతంలో జనాభా వేగంగా పెరగడం, కొత్త కాలనీలు విస్తరించడంతో ఈ వంతెన రోజువారీ ట్రాఫిక్‌ను మోయలేకపోతోంది.హబ్సిగూడా-ఈసీఐఎల్,బోడుప్పల్-ఈసీఐఎల్‌కు వెళ్లే ప్రధాన మార్గంగా ఉండటంతో ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు ఈ వంతెనపై ఆధారపడుతున్నారు" అన్నారు.వంతెన వెడల్పు తక్కువగా ఉండటంతో తీవ్రమైన ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, చిన్న పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల రోజువారీ జీవితం ప్రభావితమవుతోందని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు అవసరమని స్పష్టం చేశారు. అలాగే, ఈ పనుల కోసం ప్రత్యేక రైల్వే అభివృద్ధి ప్రణాళిక (ఎస్ఆర్‌డీపీ) కింద ఇప్పటికే నిధులు విడుదలైనట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. కాబట్టి ఎన్ఎఫ్‌సీ రైల్వే ఓవర్ బ్రిడ్జి వెడల్పు పెంపుకు అనుమతి ఇవ్వాలని ఎంపీని కోరారు. దీనివల్ల ప్రజలకు కలిగే ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బోదాసు లక్ష్మీనారాయణ, చిగుళ్ల శ్రీనివాస్, దూళిమెట్ల దయాకర్ రెడ్డి, కోదండం ధర్మారెడ్డి, ఎండి ఉస్మాన్, రాజేష్ గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ప్రజావాణి దరఖాస్తులపై జాప్యం లేకుండా పరిష్కారం చేయాలి

డిఆర్ఓ హరిప్రియ అధికారులకు ఆదేశం



**మేడ్చల్–మల్కాజిగిరి, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు జాప్యం లేకుండా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి డిఆర్ఓ మొత్తం 67 దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ హరిప్రియ మాట్లాడుతూ, ప్రజలు ఎంతో వ్యయం, ప్రయాసలతో తమ సమస్యలు పరిష్కరించాలనే నమ్మకంతో అధికారుల వద్దకు వస్తారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందన్నారు.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి జాప్యం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ శాఖలకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, ఎక్కువగా పెండింగ్ ఉన్న శాఖలు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సిబ్బందిని కేటాయించాలని ఆదేశించారు. తిరస్కరించే దరఖాస్తుల విషయంలో తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా అర్జీదారులకు స్పష్టంగా వివరించాలని తెలిపారు.స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను వెంట వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సంబంధిత అధికారులకు డిఆర్ఓ సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## తెలంగాణ ముచ్చట్లు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**జనగాం,జనవరి19(తెలంగాణ ముచ్చట్లు):**

తెలంగాణ ముచ్చట్లు దినపత్రిక క్యాలెండర్‌ను జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో పత్రికల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రజల సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకురావడంలో పత్రికలు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే సమాచారాన్ని అందిస్తూ, సమకాలీన అంశాలపై స్పష్టతనిచ్చే విధంగా తెలంగాణ ముచ్చట్లు దినపత్రిక ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ముచ్చట్లు దినపత్రిక చీఫ్ ఎడిటర్ బొల్లెపాక రాజేష్‌తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుర్రపు ప్రవీణ్, రాజారపు సుమన్ తదితరులు పాల్గొన్నారు.









## తెలంగాణ ముచ్చట్లు క్యాలెండర్–2026 ఆవిష్కరణ

**సత్తుపల్లి, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):**

ప్రజా సమస్యలకు ప్రతిబింబంగా నిలుస్తున్న తెలంగాణ ముచ్చట్లు దినపత్రిక క్యాలెండర్-2026ను సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో వివిధ ప్రాంతాల్లో అధికారులు ఘనంగా ఆవిష్కరించారు.

సత్తుపల్లిలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ జె.ఎన్. శ్రీనివాసరావు తన కార్యాలయంలో తెలంగాణ ముచ్చట్లు క్యాలెండర్-2026ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే వార్తలు, సమకాలీన అంశాలతో పత్రిక ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకురావడంలో పత్రిక పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు.

అదేవిధంగా సత్తుపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నాగేశ్వరరావు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. గ్రామీణాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. తెలంగాణ ముచ్చట్లు పత్రిక మరింత ప్రజాదరణ పొందాలని ఆయన ఆకాంక్షించారు.

ఇదే సందర్భంగా సత్తుపల్లి మండలం బి.గంగారం రైతు వేదికలో ఏఈఓ వాసంతికిరణ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. రైతుల సమస్యలు, వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశాలను ప్రాధాన్యంగా ప్రచురిస్తూ తెలంగాణ ముచ్చట్లు పత్రిక సాగిస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల గొంతుకగా పత్రిక నిలవాలని కోరారు.

# మనిషిని వెతికే ప్రయాణం

**ఖమ్మం బ్యూరో, జనవరి 19(తెలంగాణ ముచ్చట్లు):** ఆ రాత్రి హైదరాబాద్ నగరం గాఢనిద్రలో ఉంది. కానీ సీనియర్ జర్నలిస్టు ముహమ్మద్ ముజాహిద్ కళ్ళల్లో మాత్రం నిద్ర వెనకాడుతోంది. పగలు జమాతే ఇస్లామీ హింద్ వారి "మానవ గౌరవాన్ని కాపాడండి" ప్రచారం ప్రారంభోత్సవంలో ఆయన విన్న మాటలు గుండెలోతుల్లో ఇంకా ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి. ప్రవక్త ముహమ్మద్ (స) చెప్పిన ఆ మాట—"ఒక అమాయక మానవ ప్రాణం పవిత్రమైన కాబా కంటే విలువైనది"—ఆయన ఆలోచనలను కుదిపేస్తోంది.

ముజాహిద్ నెమ్మదిగా కళ్లు మూసుకున్నారు. అలసటతో నిద్రలోకి జారుకున్న ఆయనకు ఒక అద్భుతమైన కల ఎదురైంది. అది కల కాదు.. చితికిపోతున్న నగరానికి దైవం చూపించిన ఆశాకిరణం!

కలలోని దృశ్యం: ముక్కలైన నగరం

కలలో ముజాహిద్ హైదరాబాద్ నడిబొడ్డున నిలబడి ఉన్నారు. చుట్టూ చిమ్మచీకటి. ఒక్కసారిగా ఒక పెద్ద శబ్దం వినిపించింది. చూస్తుండగానే ఆకాశమంత ఎత్తున్న ఒక భారీ



అద్దం నేలకేసి కొట్టినట్లు ముక్కలైపోయింది. ఆ ముక్కల్లో ముజాహిద్‌కు భయంకరమైన దృశ్యాలు కనిపించాయి.

ఒక అద్దం ముక్కలో.. 20 ఏళ్ల విక్రమ్ అనే యువకుడు మత్తు పదార్థాల మత్తులో తన ప్రాణాన్ని తానే చిదిమేసుకుంటున్నాడు. మరో ముక్కలో.. మతం పేరుతో మనుషులు గోడలు కట్టుకుని ఒకరినొకరు అనుమానంగా చూసుకుంటున్నారు. ఇంకో ముక్కలో.. అభంశుభం తెలియని ఆడపిల్ల ఆక్రందన. ముజాహిద్ ఆ దృశ్యం చూసి వణికిపోయారు. "నా నగరం ఇలా ముక్కలైపోతుంటే నేను కేవలం వార్తలు రాస్తూ కూర్చోవాలా?" అని కలలోనే రోదించారు.

చీకటిని చీల్చిన పిలుపు

సరిగ్గా అప్పుడే, ఆ చీకటిని చీల్చుకుంటూ ఒక తెల్లని కాంతి పుంజులా ప్రచార బృందం వీధుల్లోకి రావడం ముజాహిద్ చూశారు. వారి చేతుల్లోని ప్లకార్డులు నక్షత్రాల్లా మెరుస్తున్నాయి. వారు నడుచుకుంటూ వెళ్తుంటే.. ఆ పగిలిన అద్దం ముక్కలన్నీ అద్భుతంగా ఒకదానితో ఒకటి అతుక్కుపోతున్నాయి!

విక్రమ్ చేతిలోని సిరంజి కిందపడిపోయింది; అతను కన్నీళ్లతో ప్రచారకర్తను కౌగిలించుకున్నాడు. విద్వేషం నిండిన గోడలు కూలిపోయి, అక్కడ ఒకరినొకరు గౌరవించుకునే మనుషుల నవ్వులు వికసించాయి. ముజాహిద్ కలలోనే చిరునవ్వు చిందించారు. ఆ నగరమంతా ఇప్పుడు అద్దంలా స్వచ్ఛంగా, అందంగా మెరుస్తోంది.

ముగింపు సమావేశం: కల నిజమైన వేళ

ముజాహిద్ కళ్లు తెరిచారు. కిటికీ గుండా హైదరాబాద్ సూర్యకిరణాలు ఆయన నుదుటిని తాకాయి. అది కల కాదు, ఒక కర్తవ్య బోధ అని ఆయనకు అర్థమైంది.

జనవరి 31న జరిగిన ప్రచారం ముగింపు సమావేశం. వేదికపై జమాతే ఇస్లామీ హింద్ గ్రేటర్ హైదరాబాద్ సిటీ ప్రెసిడెంట్ గంభీరంగా కూర్చుని ఉన్నారు. ముజాహిద్ గారితో పాటు ఎందరో సీనియర్ జర్నలిస్టులు ఆ వేదికపైకి వెళ్లారు.

ముజాహిద్ మైకు అందుకుని, గద్గద స్వరంతో ఇలా అన్నారు: "నేను ఆ రాత్రి ఒక కల కన్నాను. ఈ నగరం ముక్కలైపోతుంటే, మీ ప్రచారం ఆ ముక్కలను మళ్లీ అతికించడం చూశాను. అధ్యక్షా! మీరు కేవలం 15 రోజుల ప్రచారం చేయలేదు.. హైదరాబాద్ చచ్చిపోతున్న మానవత్వానికి ప్రాణం పోశారు. ఒక జర్నలిస్టుగా కాదు, ఒక మనిషిగా మీకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను."

అక్కడ ఉన్న జర్నలిస్టులందరూ ఒక్కసారిగా చప్పట్లతో ఆ అభినందనను ఆమోదించారు. ముజాహిద్ కళ్ళల్లో నీళ్లు తిరిగాయి.. ఎందుకంటే ఆయన కన్న కల ఇప్పుడు నిజంగా హైదరాబాద్ వీధుల్లో ఒక నిశ్శబ్ద విప్లవమై నడుస్తోంది.

"మనిషిని మనిషిగా గౌరవించిన చోట.. అల్లాహ్ కరుణ కురుస్తుంది." ఆ రోజు ముజాహిద్ రాసిన కథనం సారాంశం ఇదే!

## శ్రీ రాఘవేంద్ర హై స్కూల్ పై చర్యలు తీసుకోవాలి

**జోగులాంబ గద్వాల జిల్లా, (తెలంగాణ ముచ్చట్లు)**

సోమవారం శాంతినగర్ రాఘవేంద్ర ప్రైవేట్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న ఉప్పరి గిరి అనే అబ్బాయి ఇంట్లో తల్లిదండ్రులకు నేను స్కూల్ కి వెళ్తున్నా అని చెప్పి స్కూల్ కి వెళ్లకుండా శాంతినగర్ లో ఉండే ఇంట్లోనే ఆత్మహత్య చేసుకున్నాడు గిరి అనే విద్యార్థికి స్కూల్లోనే ఏమైనా టీచర్లు పెట్టే మానసిక ఒత్తిడికి లోనై ఆ విద్యార్థి భయపడి ఉరి వేసుకొని చనిపోయాడని ఎమ్మార్పీఎస్ ఏం ఎస్ ఎఫ్ భావిస్తుంది ఎందుకంటే విద్యార్థులపై ప్రైవేట్ స్కూల్లో టీచర్లు చదువు విషయంలో కానీ ఫీజుల విషయాలలో గాని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం చాలా మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారు అందులో భాగమే శ్రీ రాఘవేంద్ర హై స్కూల్లో కూడా విద్యార్థి మానసిక ఒత్తిడికి గురైనందున ఆత్మహత్య చేసుకున్నాడు అని ఎమ్మార్పీఎస్. ఎమ్మెస్ ఎఫ్ భావిస్తుంది దీనిపై సమగ్ర విచారణ జరిపి రాఘవేంద్ర హై



స్కూల్ యాజమాన్యం పై చర్య తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ డిమాండ్ చేస్తున్నం ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు

## సీనియర్ ఫోటో జర్నలిస్టు ఎం. విద్యాసాగర్ మృతి

(మొదటి పేజీ తరువాయి)

ఆదర్శంగా నిలిచిందని గుర్తు చేశారు.

విద్యాసాగర్ ఆత్మకు శాంతి చేకూరాలని, శోకతప్తులైన కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ముఖ్యమంత్రి ప్రార్థించారు. కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని ఆయన తెలియజేశారు.



# సత్ఫలితాలిస్తోన్న 'సీ–మిత్ర'

**పది రోజుల్లోనే వెయ్యి మందికి భరోసా**

**హైదరాబాద్, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):**

సైబర్ నేర బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలనే లక్ష్యంతో హైదరాబాద్ పోలీసులు ప్రారంభించిన వినూత్న కార్యక్రమం 'సీమిత్ర' ఆశించిన దానికంటే మెరుగైన ఫలితాలు ఇస్తోంది. దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో అమలు చేసిన ఈ విధానం, ప్రారంభమైన కేవలం పది రోజుల్లోనే వందలాది బాధితులకు భరోసా కల్పించింది. ఈ స్వల్ప కాలంలోనే సీమిత్ర బృందం వెయ్యి మందికి పైగా బాధితులకు స్వయంగా ఫోన్ చేసి సమస్యలను తెలుసుకుంది.

**వర్చువల్ పోలీసుల వేగవంతమైన చర్యలు**

సీమిత్ర బృందం రోజుకు సగటున వంద ఫోన్ కాల్స్ చేస్తూ బాధితుల సమస్యలను నమోదు




చేస్తోంది. బాధితుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కృత్రిమ మేధస్సు సాయంతో రెండు వందల ఫిర్యాదు డ్రాఫ్ట్‌లను సిద్ధం చేసి పంపించారు. వాటిపై బాధితులు సంతకం చేసి పంపిన వెంటనే ఎక్కడా జాప్యం లేకుండా ఇప్పటివరకు వందకు పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా నిమిషాల్లోనే వర్చువల్ పోలీసులు స్పందించడంపై బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ఇంటి నుంచే ఫిర్యాదు.. ఫోన్‌కే ఎఫ్ఐఆర్**

సైబర్ నేరానికి గురైన వారు 1930 నంబర్‌కు లేదా జాతీయ సైబర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేస్తే చాలు. వెంటనే సీమిత్ర బృందం బాధితులను సంప్రదించి వివరాలు సేకరిస్తుంది. లీగల్ అంశాలతో కూడిన ఫిర్యాదు డ్రాఫ్ట్‌ను వాట్సాప్ లేదా మెయిల్ ద్వారా పంపిస్తారు. బాధితులు సంతకం చేసిన ప్రతులు అందగానే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, ఆ కాపీని నేరుగా మొబైల్‌కు పంపిస్తున్నారు. ఈ విధానం బాధితుల సమయం, శ్రమను ఆదా చేస్తోంది.

**మానవతా దృక్పథంతో డిజిటల్ సేవలు**

సీమిత్ర సేవలను వేగంగా అందించేందుకు సైబర్ క్రైం విభాగం 24 మందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు రెండు షిఫ్ట్‌ల్లో ఈ వర్చువల్ హెల్ప్‌డెస్క్ పనిచేస్తోంది. సాధారణంగా పోలీస్ స్టేషన్‌కు రావాలంటే భయపడే బాధితులకు, పోలీసులు స్వయంగా ఫోన్ చేసి "భయపడొద్దు, మీకు న్యాయం చేస్తాం" అని చెప్పడం ధైర్యాన్ని నింపుతోందని మహిళా కానిస్టేబుళ్లు తెలిపారు.

హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని సైబర్ నేర బాధితులకు సత్వర న్యాయం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని జనవరి 9న నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ప్రారంభించారు. టెక్నాలజీతో పాటు మానవతా దృక్పథాన్ని జోడించి హైదరాబాద్ పోలీసులు తీసుకొచ్చిన ఈ 'సీమిత్ర' వ్యవస్థ, సైబర్ నేరాలపై పోరాటంలో ఒక కీలక మైలురాయిగా నిలుస్తోందని నగరవాసులు అభిప్రాయపడుతున్నారు.

# మంత్రి సీతక్క భావోద్వేగం

- మేడారం సన్నిధిలో చరిత్రాత్మక సభ
- ములుగుకు గోదావరి జలాలు
- సీఎం నిర్ణయానికి మంత్రి సీతక్క కృతజ్ఞతలు

**మేడారం, జనవరి 19 (తెలంగాణ ముచ్చట్లు):**

ఆదివాసీల ఆరాధ్య దైవాలైన సమ్మక్క-సారలమ్మ సన్నిధిలో నిర్వహించిన సభలో మంత్రి సీతక్క భావోద్వేగంతో ప్రసంగించారు. సమ్మక్క-సారలమ్మ చరిత్రను మరో వేయేళ్లు నిలిచేలా తీర్చిదిద్దిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికు, ఈ కార్యంలో భాగస్వాములైన మంత్రివర్గ సహచరులందరికీ ఒక ఆదివాసి బిడ్డగా పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

ములుగు నియోజకవర్గం గుండా వంద కిలోమీటర్ల మేర గోదావరి నది ప్రవహిస్తున్నా ఇప్పటివరకు చుక్క నీరు కూడా అందలేదని మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. అయితే నేడు జరిగిన క్యాబినెట్ సమావేశంలో ములుగుకు గోదావరి జలాలు తరలించేందుకు రూ.143 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు మంజూరు లభించిందని వెల్లడించారు. ఈ నిర్ణయం ములుగు ప్రజలకు చారిత్రాత్మక మలుపుగా నిలుస్తుందని పేర్కొన్నారు.

తన జీవితంలో రెండు కలలే ఉన్నాయని మంత్రి సీతక్క చెప్పారు. ఒకటి మేడారం ఆలయ అభివృద్ధి, రెండోది ములుగు నియోజకవర్గానికి గోదావరి జలాలు. గతంలో గోదావరి నీళ్ల కోసం ఎన్నో పాదయాత్రలు జరిగాయని గుర్తుచేస్తూ, ఈసారి ఎలాంటి ఉద్యమాలు చేయకుండానే తమ బాధను అర్థం చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి రూ.143 కోట్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములను మంజూరు చేశారని తెలిపారు. ఈ సేవలను యావత్ ఆదివాసి సమాజం, ములుగు నియోజకవర్గం చిరకాలం గుర్తుంచుకుంటుందని అన్నారు.

గత పాలకులు తమ కుల ఇలవేల్పు కోసం ఆలయాలు నిర్మించారని వ్యాఖ్యానించిన మంత్రి, సీఎం రేవంత్ రెడ్డికి సమ్మక్క-సారలమ్మతో కుల బంధం లేదని, కుటుంబ బంధం లేదని స్పష్టం చేశారు. కానీ సకల జనులకు ఆరోగ్య దైవాలైన సమ్మక్క-సారలమ్మలపై ముఖ్యమంత్రికి భక్తి, బాధ్యత, భావోద్వేగ బంధం ఉన్నాయని చెప్పారు. అందుకే కేవలం మూడు నెలల స్వల్ప వ్యవధిలో ఆలయ అభివృద్ధి పనులు పూర్తి చేయగలిగారని కొనియాడారు. ఆదివాసీల గుండెల్లో రేవంత్ రెడ్డి ఎప్పటికీ నిలిచిపోతారని స్పష్టం చేశారు.

రాష్ట్రం వెలుపల అడవుల్లోని ఆదివాసి ప్రాంతమైన మేడారంలో క్యాబినెట్ సమావేశం నిర్వహించడం చరిత్రాత్మక ఘట్టమని మంత్రి సీతక్క అభివర్ణించారు. ఈ క్యాబినెట్ సమావేశానికి హాజరై ములుగు అభివృద్ధికి కీలక నిర్ణయాలు తీసుకున్న మంత్రివర్గ సహచరులు, ఉన్నతాధికారులు, ప్రభుత్వ సలహాదారులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రముఖులందరికీ ములుగు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.



Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in